# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 330 | హైదరాబాద్ | శనివారం | 17-05-2025 | పేజీలు: 08







## పిల్లలమర్రిని సందర్శించిన

# మిస్ వరల్డ్ పోటీదారులు








## అవినీతి చేసేవాళ్లే తప్పడు ప్రచారాలు చేస్తున్నారు

బీఆర్ఎస్ నేతలపై కొండా సురేఖ ఘాటు వ్యాఖ్యలు

సిఎస్ఆర్ నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి

సెల్ఫ్ ఎంక్వైరీకి సిద్ధమా? మాజీ మంత్రులకు కొండా సురేఖ సవాల్


2

# అది మీరు చేయగలరా..

### కొండా సురేఖకు కేటీఆర్ కౌంటర్

సురేఖ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి లేదా రాహుల్ గాంధీ విచారణకు ఆదేశించగలరా..?

నిజాలు మాట్లాడినందుకు కొండా సురేఖకు అభినందనలు

తెలంగాణలో కాంగ్రెస్ కమీషన్ సర్కార్ నడుపుతోందంటూ కేటీఆర్ ట్వీట్



2


2

హైదరాబాద్‌లో ప్రయోగాత్మకంగా


## స్మార్ట్ పోల్స్..

- విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష..
- వచ్చే 3 ఏళ్లలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో విద్యుత్ కు డిమాండ్ పెరుగుతుంది..
- హైదరాబాద్‌లో ప్రయోగాత్మకంగా స్మార్ట్ పోల్స్ ఏర్పాటు: సీఎం రేవంత్ రెడ్డి

## రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు..

- రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం..
- సన్న వడ్లు, దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తుంది తెలంగాణ ప్రభుత్వం..
- రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు: మంత్రి పొన్నం ప్రభాకర్..


2


2

## పాకిస్తాన్‌కి షాక్ ఇవ్వబోతున్న భారత్..

- సింధు నదులపై ప్రాజెక్టులకు శ్రీకారం..
- రణబీర్ కాలువ పొడవు పెంచే దిశగా ఆలోచన..

## ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను కేంద్ర ప్రభుత్వం అంతం చేస్తుంది..

- ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాదులను అంతం చేయడం మంచి పరిణామం..
- ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను కేంద్ర ప్రభుత్వం అంతం చేస్తుంది..
- నక్సలైట్లతో ప్రధాని మోడీ, అమిత్ షా శాంతి చర్చలకు సిద్ధం కావాలి: చాడ వెంకట్ రెడ్డి


2

## భూములు ఉన్నవారికి రక్షణ కల్పించడమే భూ భారతి లక్ష్యం.

ఉదయం పేరు కనిపించి మరుసటి రోజు మాయం అయ్యేది ధరణిలో..

భూ భారతిలో అలాంటి పరిస్థితి ఉండదు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్


2

## పాక్ అప్పులు తెచ్చి.. మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల పరిహారం

- ఉగ్రవాది మసూద్ అజార్‌కి పాక్ రూ. 14 కోట్లు ఇస్తోంది..
- ఐఎంఎఫ్ పాక్ రుణంపై మరోసారి ఆలోచించాలి..
- పాకిస్తాన్ టెర్రర్ ప్లాన్స్‌పై రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక..


2

### పార్టీకి చెల్లి రాజీనామా చేస్తుందేమోనని

## భయం పట్టుకుంది..

- కమిషన్లతో నడిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీది..
- పార్టీకి చెల్లి రాజీనామా చేస్తుందేమోనని భయం పట్టుకుంది..
- కేటీఆర్ అబద్ధాలు చెప్పి కాలం వెల్లదిస్తున్నారు: మంత్రి సీతక్క


2

# రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు..

- రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం..
- సన్న వడ్లు, దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తుంది తెలంగాణ ప్రభుత్వం..
- రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు: మంత్రి పొన్నం ప్రభాకర్..

హైదరాబాద్ మే 16(ప్రజాక్షేత్రం):

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో సివిల్ సప్లయ్, వరి ధాన్యం కొనుగోలుపై మంత్రులు, సీఎస్, జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో జరుగుతున్న వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లు, దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తుంది అన్నారు. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎస్ తో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ జరిగిందని పేర్కొన్నారు.

అయితే, అధిక తూకం లేకుండా, ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండా.. చర్యలు తీసుకోవడంతో పాటు పేమెంట్ ఆలస్యం కాకుండా వెంట వెంటనే రైతుల ఖాతాల్లో పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రైతులకు ఏమైనా ఇబ్బంది కలిగితే టోల్ ఫ్రీ నెంబర్ కి ఫిర్యాదు చేయండి అని సూచించారు. కానీ, రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు అని కోరారు. ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది.. పంట ఎండి పోయిందనే అవకాశం లేకుండా విద్యుత్ ఇబ్బందులు లేకుండా, నీటిని వాడుకుంటూ పంటలు కాపాడుకున్నాం అన్నారు. ఎందుకంటే, మాది రైతుల ప్రభుత్వం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

# అది మీరు చేయగలరా..

- కొండా సురేఖకు కేటీఆర్ కౌంటర్
- సురేఖ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి లేదా రాహుల్ గాంధీ విచారణకు ఆదేశించగలరా..?
- నిజాలు మాట్లాడినందుకు కొండా సురేఖకు అభినందనలు
- తెలంగాణలో కాంగ్రెస్ కమీషన్ సర్కార్ నడుపుతోందంటూ కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్ మే 16(ప్రజాక్షేత్రం):

వరంగల్‌లో గురువారం మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. మంత్రులు డబ్బులు తీసిన తర్వాతే ఫైళ్లపై సంతకాలు పెడతారని ఆమె చెప్పిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా శుక్రవారం స్పందించారు. కొండా సురేఖ మాట్లాడిన కొన్ని నిజాలకు అభినందనలు అని, తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ "కమీషన్ సర్కార్" నడుస్తోందని విమర్శించారు. 30 శాతం కమిషన్ లేకుండా ఫైళ్లపై మంత్రులు సంతకాలు పెట్టరని వారి సహచర మంత్రులే చెబుతున్నారని, సచివాలయం లోపల కాంట్రాక్టర్లు ధర్నాలు చేయడం చూస్తే, ఈ వ్యవస్థలో కమిషన్ వ్యవహారం ఎంత లోతుగా ఉందో స్పష్టమవుతోందన్నారు.

మంత్రుల పేర్లను బహిర్గతం చేసి ప్రజలకు సత్యం చెప్పాలని కొండా సురేఖని కోరుతున్నానని, రేవంత్ రెడ్డి లేదా రాహుల్ గాంధీ, ఈ ఆరోపణలపై విచారణకు ఆదేశిస్తారా? అంటూ కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు. దీనిపై కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తాను చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తప్పుగా ప్రచారం చేస్తోందని, తన మాటల ఉద్దేశం గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులపైనేనని స్పష్టం చేశారు. "పనులకు అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారు అన్నదే నా మాట. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్





నేతలపై ఎలాంటి విమర్శలు చేయలేదు" అంటూ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారానికి తావు ఇవ్వడం సరైంది కాదని ఆమె పేర్కొన్నారు.

# అవినీతి చేసేవాళ్లే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు

- బీఆర్ఎస్ నేతలపై కొండా సురేఖ ఘాటు వ్యాఖ్యలు
- సిఎస్ఆర్ నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి
- సెల్ఫ్ ఎంక్వైరీకి సిద్ధమా? మాజీ మంత్రులకు కొండా సురేఖ సవాల్

హైదరాబాద్ మే 16(ప్రజాక్షేత్రం):

బీఆర్ఎస్ పార్టీపై మంత్రి కొండా సురేఖ ఘాటు విమర్శలు చేశారు. సిఎస్ఆర్ నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొంటూ, తాను ఎప్పుడూ మంత్రులు కమిషన్ తీసుకుంటారని మాత్రమే వ్యాఖ్యానించానని, కాంగ్రెస్ మంత్రులను ఉద్దేశించి కాదని స్పష్టంచేశారు. అయితే తన మాటలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు చెందిన కొంతమంది నేతలు తప్పుడు వీడియో ఎడిటింగ్‌తో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తాను చెప్పిన మాటల్ని అసంపూర్ణంగా ప్రచారం చేసి బద్నాము చేయాలని ప్రయత్నం జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. ''నేను ఎవరు అన్నా వాళ్లను తానే అనుకున్నారు--- కాంగ్రెస్ మంత్రులు అని నేనెప్పుడూ అనలేదు,'' అని కొండా సురేఖ స్పష్టం చేశారు.

''బీఆర్ఎస్ నేతలు, మంత్రులుగా పనిచేసిన వారు తన ఆస్తులపై సెల్ఫ్ ఎంక్వయిరీ చేయించుకోండి. మంత్రి అయ్యే ముందు మీ ఆస్తి ఎంత, ఇప్పుడు ఎంత పెరిగిందో చెబితే నిజాలు వెలుగులోకి వస్తాయి,'' అని సురేఖ ధీగా సవాల్ విసిరారు. ''కవిత ఇల్లు లేదంటారు, కానీ పెద్ద ఇల్లు ఎలా వచ్చింది? కేటీఆర్ ఫార్మ్ హౌస్ ఎలా సాధించారు? అవినీతికి పాల్పడక పోతే ఈ స్థాయికి ఎలా వచ్చారు?'' అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు పారదర్శకంగా, అర్హులకే అందుతున్నాయని స్పష్టం చేశారు. ''పేద నియామకాల్లో పూర్తిగా పరిశీలన జరుగుతున్న తర్వాతే నియామకాలు చేస్తున్నాం. కానీ బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలతో పథకాలను ఎడాపెడా విమర్శిస్తున్నారు,'' అని విమర్శించారు.

అంతేకాకుండా.. 'సెక్రటేరియట్‌ను బీఆర్ఎస్ పూర్తిగా చెడగొట్టింది. అక్కడ మేమేం మాట్లాడలేని పరిస్థితిని బీఆర్ఎస్ ప్రభుత్వం సృష్టించింది. ప్రతి చిన్న ఫైల్‌కే డబ్బులు తీసుకునే అలవాటు తెచ్చింది అని మండిపడ్డారు. తనపై కొనసాగుతున్న తప్పుడు ప్రచారాలను తట్టుకోలేక పోతున్నట్లు పేర్కొంటూ, దీన్ని వెంటనే ఆపకపోతే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ''మేము ఏం మాట్లాడినా భూతంగా చూస్తున్నారు. ప్రజల ముందు వాస్తవాలు చెప్పినంత మాత్రాన ఎందుకు భయపడుతున్నారు?'' అని ప్రశ్నించారు.

# పాక్ అప్పులు తెచ్చి.. అజార్‌కు రూ.14 కోట్ల పరిహారం

- ఉగ్రవాది మసూద్ అజార్‌కి పాక్ రూ. 14 కోట్లు ఇస్తోంది..
- ఐఎంఎఫ్ పాక్ రుణంపై మరోసారి ఆలోచించాలి..
- పాకిస్తాన్ టెర్రర్ ప్లాన్స్‌పై రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక..

నేషనల్ బ్యూరో మే 16(ప్రజాక్షేత్రం):

ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ నాశనం చేసిన ఉగ్రవాద నెట్వర్క్‌ని పాకిస్తాన్ పునర్నిర్మించడానికి ప్రయత్నిస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత వైమానిక యోధుల తెగువను ఆయన ప్రశంసించారు. భుజ్ వైమానిక స్థావరంలో ఆయన మాట్లాడుతూ.. ఐక్యరాజ్య సమితి ప్రకటించిన ఉగ్రవాది అయిన జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కి పాకిస్తాన్ ప్రభుత్వం రూ. 14 కోట్లను ప్రటించిందని, పాకిస్తాన్‌కి రుణం ఇచ్చే అంశాన్ని ఐఎంఎఫ్ పునరాలోచించాలని రాజ్‌నాథ్ సింగ్ కోరారు.

''మురిద్కే, బహవల్పూర్‌లలో ఉన్న లష్కరే తోయిబా (LeT), జైషేఏమొహమ్మద్ (JeM) ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పునర్నిర్మించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఆర్థిక సహాయం ప్రకటించింది. ఐఎంఎఫ్ నుండి వచ్చే ఒక బిలియన్ డాలర్లలో గణనీయమైన భాగాన్ని ఖచ్చితంగా ఈ ఉగ్రవాద మౌలిక సదుపాయాలకు నిధులు సమకూర్చడానికి ఉపయోగిస్తారు. దీనిని ఐఎంఎఫ్ పరోక్ష నిధులుగా పరిగణించదా?'' అని రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు.

భారత్ మే 09న, భారత్ పాకిస్తాన్ మధ్య ఘర్షణ తీవ్ర స్థాయిలో ఉన్న సమయంలో ఐఎంఎఫ్ పాకిస్తాన్‌కి 1బిలియన్ డాలర్ల రుణాన్ని మంజూరు చేసింది. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం చెప్పినప్పటికీ ఐఎంఎఫ్ వినిపించుకోలేదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో, భారత్ పాకిస్తార్, పీఓకేలోని 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసింది. పాక్ పంజాబ్ ప్రావిన్సుల్లోని బాహవల్పూర్‌లోని జైషే మహ్మద్ స్థావరంపై భారత్ దాడి చేసింది. ఈ దాడిలో మసూద్ అజార్ కుటుంబ సభ్యులు 10 మంది మరణించారు.

అయితే, ఇటీవల ఉగ్రవాద స్థావరం ఉన్న మురిడ్కే ప్రాంతాన్ని పాకిస్తాన్ మంత్రి రాణా తన్వీర్ హుస్సేన్ సందర్శించారు. ప్రభుత్వం తన సొంత ఖర్చులతో ఈ ప్రాంతాన్ని పునర్నిర్మిస్తుందని చెప్పాడు. ఈ ప్రకటన వెలువడిన ఒక రోజు తర్వాత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# పార్టీకి చెల్లి రాజీనామా చేస్తుందేమోనని భయం పట్టుకుంది..

- కమిషన్లతో నడిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీది..
- పార్టీకి చెల్లి రాజీనామా చేస్తుందేమోనని భయం పట్టుకుంది..
- కేటీఆర్ అబద్ధాలు చెప్పి కాలం వెల్లదిస్తున్నారు: మంత్రి సీతక్క

హైదరాబాద్ మే 16(ప్రజాక్షేత్రం):

ఎన్టీవీతో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కమిషన్లతో నడిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీది అని ఆరోపించింది. కేటీఆర్ కు అధికారం పోయాక పిచ్చోడు అయిపోయాడు అంటూ మండిపడింది. చెల్లి రేపో మాపో రాజీనామా చేస్తదని తెలుస్తుంది అన్నారు. కమిషన్లకి కక్కుర్తి పడ్డది కేటీఆర్.. బీఆర్ఎస్ పార్టీది కమిషన్ల ప్రభుత్వం, కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం మాది అని ఆమె అన్నారు. ఇక, సుందరిమణుల్లో ఒకరికో ఒక్క అమ్మాయి అలా చేస్తే దాన్ని ప్రభుత్వానికి అంటగట్టడం అవివేకం, దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేసింది. కేటీఆర్ అబద్ధాలు చెప్పి కాలం వెల్లదిస్తున్నారు..గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో భూములు మారిపోయాయని మంత్రి సీతక్క పేర్కొనింది.

అయితే, ధరణిలో మోఖ మీద ఉన్న రైతులకు కాకుండా వేరే వాళ్ళకి భూములు పట్టాలు చేశారని సీతక్క అన్నారు. భూమి న్యాయంగా ఎవ్వరికి దక్కాలో వారికే దక్కేందుకు తీసుకొచ్చిందే భూ భారతి లక్ష్యం.. భూ స్వాములకు తిరిగి భూములు తీసుకోవడం కోసం ధరణి పని చేసింది.. జూన్ 2వ తేదీ నుంచి రైతుల కన్నీళ్లు తుడిచేది భూ భారతి అమలు చేస్తున్నాం.. ఇక, రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు.. ఐటిడిఎల పరిధిలో ఉన్న వాళ్ళకు స్పెషల్ గా ఇండ్లు ఇస్తాం.. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే ఇందిరమ్మ ఇండ్లు.. ప్రజా ప్రతినిధులు అర్హత లేని వారు ఉంటే చెప్పండి తొలగించడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ లిస్టులో రాకపోతే తరువాత వచ్చే లిస్టులో ఉంటదని మంత్రి సీతక్క వెల్లడించింది.

ఇక, భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా రెండో విడత పెంచికల్ పెట్ లో నిర్వహించడం జరుగుతుందని మంత్రి సీతక్క అన్నారు. 12 ఏళ్ల నుంచి ఎదుర్కొంటున్న చిక్కు ముడులను తీయడానికి భూ భారతి చట్టం తీసుకొచ్చాం.. కాస్తూ కాలం తీసేయడంతో రైతులు ఆత్మహత్యలు, అధికారులపై దాడులు జరిగాయి.. కేసీఆర్ మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాహుల్ గాంధీ కూడా ధరణిని తీసేస్తామని అన్నారు.. రైతు హక్కులు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.. పోడు చేస్తున్న రైతులకు గిరి వికాసం క్రింద సోలార్ ను అందించి భూమి సస్య శ్యామలం చేయాలని కోరారు.. ప్రతి నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం.. ఐటిడిఎ నుంచి కూడా ఆదివాసులకు అందించేందుకు చర్యలు చేపట్టాం.. ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు రైతులకు సహకరించాలి, ఎలాటి ఇబ్బందులు పెట్టొదని పేర్కొన్నారు. కొత్త అడవిని కొట్టవద్దు. దాని కోసం అవగాహన కల్పిస్తామని సీతక్క చెప్పుకొచ్చారు.

# పాకిస్తాన్‌కి షాక్ ఇవ్వబోతున్న భారత్..

- సింధు నదులపై ప్రాజెక్టులకు శ్రీకారం..
- రణబీర్ కాలువ పొడవు పెంచే దిశగా ఆలోచన..

నేషనల్ బ్యూరో మే 16(ప్రజాక్షేత్రం):

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ ''సింధు జలాల ఒప్పందాన్ని'' నిలిపేసింది. 26 మందిని బలి తీసుకున్న ఈ ఉగ్ర ఘటనకు పాకిస్తాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాదులు పాల్పడినట్లు తేలింది. పాకిస్తాన్ దేశంలో 80 శాతం మంది ప్రజలకు ఈ సింధు నది, దాని ఉపనదుల జలాలే జీవనాధారం. ప్రస్తుతం, ఈ ఒప్పందాన్ని నిలిపేయవద్దని పాకిస్తాన్ భారత్‌ని కోరుతోంది. ఇదిలా ఉంటే, భారత్ మాత్రం పాకిస్తాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చినంత కాలం ఈ ఒప్పందం నిలిచే ఉంటుందని స్పష్టం చేసింది.

తాజాగా, సింధు నది జలాల విషయంలో భారత్ దాయాదికి మరో షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. అంతర్గత వర్గాల సమాచారం ప్రకారం, సింధు జలాలను సమర్థవంతంగా వాడుకోవాలని భారత్ భావిస్తోంది. పాకిస్తాన్ పంటలకు నీటిని అందించే ప్రధాన నది నుంచి నీటిని మళ్లించే ప్రణాళికల్ని భారత్ పరిశీలిస్తోంది. భారత్ గుండా పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు వెళ్లే చీనాబ్ పై ఉన్న రణబీర్ కాలువ పొడవును 120 కి.మీకి రెట్టింపు చేయాలని చూస్తోంది. ఈ ఒప్పందంపై సంతకం చేయడానికి ముందే అంటే, 1960కి ముందే ఈ కాలువ నిర్మించబడింది.భారత్ చీనాబ్ నది నుంచి పరిమిత మొత్తంలో నీటిని తీసుకోవడానికి అనుమతి ఉంది. కాలువ విస్తరణకు సంవత్సరాలు పట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇది సెకన్‌కి 150 క్యూబిక్ మీటర్ల నీటిని మళ్లించడానికి వీలు కల్పిస్తుంది. ప్రస్తుతం ఇది 40 క్యూబిక్ మీటర్లుగా ఉంది. రణబీర్ కాలువ విస్తరించడంపై ప్రభుత్వం చర్చిస్తున్నట్లు ప్రస్తుతానికి నివేదించబడలేదు. కాలువను విస్తరించడంతో పాటు, ఆ దేశానికి కేటాయించిన సింధు, చీనాబ్, జీలం నుంచి నీటిని మెరుగ్గా వాడుకునేందుకు భారత్ సిద్ధమైంది. ఈ నీటిని ఉతగ్గర భారత రాష్ట్రాలతకు తరలించే అవకాశాన్ని భారత్ పరిశీలిస్తోందని రాయిటర్స్ వార్తా సంస్థ చెబుతోంది. కొత్తగా ఈ ఐదు రిజర్వాయర్ ప్రాజెక్టుల్ని భారత్ గుర్తించిందని, వాటిలో నాలుగు చీనాబ్, జీలం నదులపై ఉన్నట్లు తెలిపింది.

ఇటీవల, ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాని మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని, సింధు జలాల ఒప్పందాన్ని ఉద్దేశిస్తూ, ''నీరు, రక్తం కలిసి ప్రవహించలేవు'' అని అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్నంత కాలం ఒప్పందాన్ని భారత్ నిలిపి ఉంచుతుందని ఆయన స్పష్టం చేశారు. అయితే, పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ మాట్లాడుతూ.. ఈ ఒప్పందాన్ని నిలిపేయడం చట్టవిరుద్ధమని వాదిస్తూ, భారత్‌కి లేఖ రాశారు.అయితే, ప్రస్తుతం సింధు నది వ్యవస్థ నుంచి భారత్ గణనీయమైన మొత్తంలో నీటిని నిలిపేయడం లేదా మళ్లించడం కోసం ఆనకట్టలు, కాలువలు, ఇతర మౌలిక సదుపాయాలను నిర్మించడానికి భారతదేశానికి సంవత్సరాలు పడుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, పాకిస్తాన్‌కి వెళ్లే కొద్ది మొత్తాన్ని అడ్డుకున్నా కూడా ఆ దేశంలోని వ్యవసాయం అస్తవ్యస్తం అవుతుందని చెబుతున్నారు.

# ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను కేంద్ర ప్రభుత్వం అంతం చేస్తుంది..

- ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాదులను అంతం చేయడం మంచి పరిణామం..
- ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను కేంద్ర ప్రభుత్వం అంతం చేస్తుంది..
- నక్సలైట్లతో ప్రధాని మోడీ, అమిత్ షా శాంతి చర్చలకు సిద్ధం కావాలి: చాడ వెంకట్ రెడ్డి

అక్కన్నపేట మే 16(ప్రజాక్షేత్రం):

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో సీపీఐ మండల మహాసభలు జరుగుతున్నాయి. ఈ వేడుకలకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి, ఉగ్రవాదులను అంతం చేయడం ప్రపంచశాంతికి శుభ పరిణామం అన్నారు. నక్సలైట్లు శాంతి చర్చలకు సిద్ధమన్న చర్చించకుండా కక్ష ధోరణి వైఖరితో కేంద్ర ప్రభుత్వం, అమిత్ షా వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను అంతం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దారుణం అన్నారు. ఇప్పటికే వందల మంది మావోయిస్టులను చంపడం రాజ్యాంగ విరుద్ధం.. అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు.. వామపక్ష పార్టీలన్నీ ఖగర్ ఆపరేషన్ ను తీవ్రంగా ఖండిస్తున్నాయి.. నక్సలైట్లతో ప్రధాని మోడీ, అమిత్ షా శాంతి చర్చలకు సిద్ధం కావాలి అని చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.

అయితే, కొత్త ఆసుపత్రి నిర్మాణం పేరుతో ఇప్పుడు కొనసాగుతున్న హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రి భవనాన్ని కూల్చివేయద్దు అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంత వరప్రదాయాన్ని గౌరవెల్లి ప్రాజెక్టును గత బీఆర్ఎస్ కాలంలో కేసీఆర్ పూర్తి చేయలేదు అని ఆరోపించారు. ఇప్పుడు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా రెండేళ్లు గడుస్తున్నప్పటికీ 437 కోట్ల రూపాయలు తీసుకువచ్చాను అంటున్నాడు కానీ ప్రాజెక్టు పనులు మాత్రం పూర్తి కావడం లేదని విమర్శలు గుప్పించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయాలనే డిమాండ్ తో సీపీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తామని చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# వివాదాస్పద వ్యాఖ్యలపై కొండా సురేఖ క్లారిటీ..

- మంత్రులు మాత్రమే కమిషన్ తీసుకుంటారు అని మంత్రమే చెప్పాను
- కాంగ్రెస్ మంత్రులు అని నేను అనలేదు

హైదరాబాద్ మే 16(ప్రజాక్షేత్రం):

ఇటీవల మంత్రి కొండా సురేఖ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ హాట్ టాపిక్ గా మారుతున్నారు. కొన్ని రోజుల క్రితం తమ బంధువుల అబ్బాయికి ఉద్యోగం కావాలని మంత్రి శ్రీధర్ బాబును కోరడం ఆ వ్యాఖ్యలు కాస్త వైరల్ కావడంతో విమర్శలు వెల్లువెత్తాయి. ఇప్పుడు మంత్రులు కమిషన్ తీసుకుంటారు అనే వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. మంత్రుల దగ్గర ఏ పని జరగాలన్నా.. ఏ ఫైల్ కదలాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందే అంటూ మంత్రి కొండా సురేఖ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఈ వ్యాఖ్యలపై కొండా సురేఖ క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ ఆమె ఏం చెప్పారంటే?

కొండా సురేఖ మాట్లాడుతూ.. సీఎస్ఆర్ నిధులతోనే అభివృద్ధి పనులు చేస్తున్నాం.. మంత్రులు మాత్రమే కమిషన్ తీసుకుంటారు అని మంత్రమే చెప్పాను.. కాంగ్రెస్ మంత్రులు అని నేను అనలేదు.. బీఅర్ ఎస్ పెయిడ్ వాళ్ళు కావాలని దీన్ని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. బీఅర్ ఎస్ నేతలు కమిషన్ తీసుకొని పనులు చేశారు.. గతంలో బీఅర్ ఎస్ పార్టీలో మంత్రులుగా పని చేసిన వాళ్ళు సెల్ఫ్ ఎంక్వైరీ చేయించుకోండి.. మంత్రి కాకముందు మీ అస్తులు ఎంత?ఇప్పుడు మీ అస్తులు ఎంత పెరిగిందో ఎంక్వయిరీ చేయించండి.. నిజాలు బయటకు వస్తాయన్నారు.

గోరంతలు కొండంతలు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. పూర్తి వీడియోలు ప్రసారం చేయకుండా ఎడిటింగ్ తో తప్పుడు ప్రచారాలు చేసి బద్నాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు పేదలకు మాత్రమే అందాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది.. కాంగ్రెస్ కార్యకర్తలకి అందాలని ఎక్కడ కూడా లేదు. అర్హులకు మాత్రమే పథకాల అందుతున్నాయి.. ఇలా పారదర్శకంగా ప్రభుత్వం నడుపుతుంటే కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. సెక్రటేరియట్ ను చెడగొట్టిపోయారు.. సెక్రటేరియట్లో మేము ఏమీ మాట్లాడలేని పరిస్థితి ఉండేది.. ఈ పరిస్థితులు తీసుకొచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం.

ప్రతి చిన్న ఫైల్ కి డబ్బులు తీసుకునే తీరుగా సెక్రటరీ తయారయింది.. మంత్రులు తప్పు చేశారని ట్రోలింగ్ చేస్తున్న వాళ్ళు వెంటనే ఆపకపోతే సైబర్ క్రైమ్ కి ఫిర్యాదు చేస్తాను ..బీఆర్ఎస్ వాళ్లు మేము ఏది మాట్లాడినా భుతుగా చూస్తున్నారు.. కవిత ఏమండీ నాకు ఇల్లెలేదు అన్నారు.. మరి కవిత కి ఇంత పెద్ది ఇల్లు ఎలా వచ్చింది.. కేటీఆర్ కి ఇల్లు లేదు అన్న కేటిఅర్ కి ఫార్మా హౌజ్ ఎలా వచ్చింది.. అవినీతికి పాల్పడకుండా ఇంత ఆస్తి ఎలా వచ్చింది.. కాళేశ్వరంలో ఏమీ కాలేదు కేవలం పగులు వచ్చింది అంటున్నారు.. కానీ అక్కడ నీళ్లు నిలిచే పరిస్థితి లేదు.. ఇలా అవినీతికి పాల్పడి మా మీదా తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. దీన్ని సహించేది లేదు అని బీఆర్ఎస్ కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.



# భూములు ఉన్నవారికి రక్షణ కల్పించడమే భూ భారతి లక్ష్యం.

- ఉదయం పేరు కనిపించి మరుసటి రోజు మాయం అయ్యేది ధరణిలో..
- భూ భారతిలో అలాంటి పరిస్థితి ఉండదు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్

హైదరాబాద్ మే 16(ప్రజాక్షేత్రం):

నిర్మల్ జిల్లాలోని కుంటాల సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భూములు ఉన్నవారికి రక్షణ కల్పించడమే భూ భారతి లక్ష్యం అన్నారు. నాలుగు పైలెట్ మండలాల్లో 13 వేల అప్లికేషన్లు వచ్చాయి.. సాధ్యమైనంత వరకు సమస్యలు అన్ని పరిష్కరిస్తాం.. ధరణి వల్ల ఇబ్బంది పడ్డారో అలాంటి సమస్య భూ భారతిలో ఉండదు.. ఉదయం పేరు కనిపించి మరుసటి రోజు పేరు మాయం అయ్యేది ధరణిలో.. భూ భారతిలో అలాంటి పరిస్థితి ఉండదని తేల్చి చెప్పారు. రైతు గుండె మీద చేయి వేసుకొని పడుకోవచ్చు.. ఉద్దేశ పూర్వకంగా ఏ అధికారి తప్పు చేస్తే అప్పీల్ కు వెళ్ళొచ్చు.. ఇప్పుడు అప్పీల్ అథారిటీ ఏర్పాటు చేస్తున్నాం.. ఏ అప్లికేషన్ ఇచ్చినా పైసా ఖర్చు లేదు.. ఎవ్వరి చుట్టూ తిరగాల్సిన పని లేదని పేర్కొన్నారు. అలాగే, జూన్ 2వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ యంత్రాగం వస్తుంది అని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

అయితే, పాత 9 లక్షల 26 అప్లికేషన్ లో న్యాయమైన వాటికీ పరిష్కారం చేస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రతి భూమిని సర్వే చేయాల్సిన అవసరం ఉంది.. సరిహద్దులతో పాటు సర్వే మ్యాప్ లు పెట్టుతాం.. భూ భారతి చట్టంలో ఉంది.. వెయ్యి మంది సర్వేయర్లను నియమించే ప్రక్రియ కొనసాగుతుంది.. లైసెన్స్ సర్వేయర్లను 6 వేల మందిని నియమిసున్నాం.. అయితే, గత ప్రభుత్వం వీఆర్ఓలను జూన్ 2వ తేదీ నుంచి గ్రామాల్లోకి పంపిస్తాం.. భూ భారతి అమలులో తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తెలిసిందే.. నాటి సీఎం అప్పులు చేసి పెట్టారు.. కానీ, మా ప్రభుత్వం డబ్బులు ఉంటే దాచుకునే దోచుకునేది కాదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# హైదరాబాద్ లో ప్రయోగాత్మకంగా స్మార్ట్ పోల్స్..

- విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష..
- వచ్చే 3 ఏళ్లలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో విద్యుత్ కు డిమాండ్ పెరుగుతుంది..
- హైదరాబాద్ లో ప్రయోగాత్మకంగా స్మార్ట్ పోల్స్ ఏర్పాటు: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మే 16(ప్రజాక్షేత్రం):

విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు. గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 202526లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగుతుంది అని అంచనా వేశారు. 203435 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుంది అని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు అధికారులు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకు వచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టులకు విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టుకుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు.

అయితే, రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఎతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైనా దృష్టి సారించాలి.. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు.. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుంది అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, సెక్రటెరియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్కు లాంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను అందుబాటులోకి తీసుకు రావాలని రేవంత్ రెడ్డి వెల్లడించారు.



## జననేత ఎమ్మెల్యే యాదయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మొత్కుపల్లి మైపాల్

**-గజమాలతో సత్కరించిన మైపాల్**




**చేవెళ్ల, మే 16(ప్రజాక్షేత్రం):** చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం చేవెళ్ల లో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల, శంకర్ పల్లి, మొయినాబాద్, షాబాద్, నవాబ్ పేట మండలాలతో పాటు మున్సిపల్ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చేవెళ్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైపాల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యాదయ్య ను గజామాల, శాలువాలతో కేక్ కట్ చేసి ఘనంగా సత్కరించారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కేశవ ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీని ప్రారంభించిన మాజీ మంత్రి గంగుల

**జూలపల్లి,మే 16(ప్రజాక్షేత్రం):**

జూలపల్లి మండల పరిధిలోని కోనరావుపేట గ్రామంలో కేశవ ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి గంగుల కమలాకర్,పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై,ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు గంగుల కమలాకర్, రఘువీర్ సింగ్ యాజమాన్యం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇతర నాయకులతో పాటు, యాజమాన్యం వారి శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## పండుగలా ఎమ్మెల్యే యాదయ్య పుట్టినరోజు వేడుకలు

**గోపులారం మాజీ సర్పంచ్ పాడువు శ్రీనివాస్**

**శంకర్ పల్లి మే 16(ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం పండుగలా జరిగాయి. శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో చేవెళ్ల కెజిఆర్ గార్డెన్ లో కోలాహలంగా మారింది. ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి గోపులారం మాజీ సర్పంచ్ పాడువు శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కెజిఆర్ గార్డెన్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తు తరాలకు బాటచూపే నాయకుడు యాదన్న చూపే మార్గంలోనే పయనిస్తానని పాడువు శ్రీనివాస్ పేర్కొన్నారు. స్ఫూర్తిగా గ్రామ, మండల ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు.




## అక్రమ సంబంధంతో భర్తను హత్య చేయించిన భార్య

**వలిగొండ,మే 16(ప్రజాక్షేత్రం):**

మండలంలోని సంగెము గ్రామంలో భీమలింగం కత్వ వద్ద రెండు రోజుల క్రితం మృతదేహం లభించడం జరిగింది.సంగెము గ్రామ పంచాయతీ కార్యదర్శి కుక్కుడాల జితేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టడం జరిగింది. శుక్రవారం రామన్నపేట సిఐ వలిగొండ ఎస్సై విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భువనగిరికి చెందిన బేరు సురేష్ ఇటీవల భీమలింగంకత్వలో మృతదేవం లభ్యం కావడంతో పోలీసులు విచారణ చేపట్టగా బేరు సురేష్ భార్య మంగ అక్రమ సంబంధం పెట్టుకొని పల్లెర్ల స్వామి అనే వ్యక్తితో హత్య చేయించడం జరిగింది. పోలీసుల సమక్షంలో నేరం ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచి.రిమాండ్ చేయడం జరిగింది అని పోలీసులు తెలిపారు.ఈ సమావేశం లో రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు, వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్,ట్రైనింగ్ ఎస్సై,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

**విశాఖపట్నం,మే 16(ప్రజాక్షేత్రం):**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ఉత్తర నియోజకవర్గం పరిధిలో గల 53, 54 వార్డులలో నేషనల్ హైవే కు ఆనుకొని ఉన్న గ్రీన్ బెల్ట్ లలో ప్రజల ఆరోగ్యం,శరీర సౌష్ఠవం,ఆహ్లాదం కొరకు పార్కుల అభివృద్ధి,వాకింగ్ ట్రాక్ లు,జిమ్ ఎక్విప్మెంట్లు, పిల్లల ఆటల కొరకు చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్మెంట్ ల నిర్మాణాల కొరకు జీవీఎంసీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు 70 లక్షల రూపాయలు మంజూరు చేసిందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు.శుక్రవారం ఆయన ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి, విష్ణుకుమార్ రాజు, 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ ఆలీ, 54 వ వార్డు ప్రతినిధులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో గ్రీన్ బెల్ట్ లను ఆక్రమణకు గురికాకుండా వాటిని సద్వినియోగం పరుచుకునే క్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్యం,ఆహ్లాదం కొరకు, పిల్లల ఆటల కొరకు నేషనల్ హైవే లో పార్వతి నగర్ గ్రీన్ బెల్ట్ నందు 20 లక్షల రూపాయలతో వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ ప్లే ఎక్విప్మెంట్ ,జిమ్ ఎక్విప్మెంట్ నిర్మాణం,19 లక్షల 10 వేల తో జ్యోతి నగర్ గ్రీన్ బెల్ట్ పార్కు అభివృద్ధి, జిమ్ ఎక్విప్మెంట్, చిల్డ్రన్ ప్లే ఎక్విప్మెంట్ నిర్మాణం, 10 లక్షల 60 వేల రూపాయలతో లక్ష్మీ నగర్ గ్రీన్ బెల్ట్ పార్క్ అభివృద్ధి ప్లేగ్రౌండ్ ఏర్పాటు నిర్మాణం, అలాగే 20 లక్షల రూపాయలతో వివేకానంద నగర్ గ్రీన్ బెల్ట్ పార్క్ అభివృద్ధి ఏర్పాట్లకు నిర్మాణాల కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని,ఈ అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయవలసిందిగా జీవీఎంసీ అధికారులకు ఆదేశించడమైనదని , ఈ అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాలు పూర్తయిన అనంతరం ప్రజలు ఈ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని మేయర్ తెలిపారు.

అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు పి విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ



మొట్టమొదటిసారిగా ఉత్తరం నియోజకవర్గంలో విశాఖ నగర మేయరు గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినందుకుగాను మేయర్ కు అభినందనలు తెలిపారు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఉత్తరం నియోజకవర్గంలో జీవీఎంసీ మంజూరు చేసేందుకు సహకరించాలని మేయర్ ను కోరారు.ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో జీవీఎంసీ అధికారులు,టిడిపి, జనసేన,బిజెపి నాయకులు నజీర్,ఉషా కిరణ్,సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- **చిన్నపిల్లలకు దోమలు కుట్టకుండా దోమతెరలు ఉపయోగించాలి**
- **ఉదయాన్నే డెంగు, దోమలు, పగటిపూట పుడతాయని వాటిని నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలి**
- **చుట్టుప్రక్కల నీరు నిల్వ ఉండడా నిలువ ఉండకుండా చూసుకోవాలి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 16(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధి లోని, చందన వెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా చందన వెల్లి డాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ ధోమకాటును నివారించాలని దీంతోపాటు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చిన్నపిల్లలకు దోమలు, కుట్టకుండా దోమతెరలు ఉపయోగించాలని సూచించారు, ప్రతిరోజు ఉదయం ఉదయాన్నే దోమలు పగటిపూట, పుడతాయని వాటిని నివారించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చుట్టుప్రక్కల నీరు నిలవకుండా చూసుకోవాలని ఆయన చందన వెల్లి, దాని మారుమూల గ్రామాల ప్రజలకు డాక్టర్ సూచించారు, అదే విధంగా, డెంగ్యాధి చాలా ప్రమాదకరమని ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నప్పటికీ మీరు నిల్ నీరు నిల్వ ఉండకుండా చూసు కొన్ని బాధ్యత ప్రజలపై ఉందని ఆయన పేర్కొన్నారు, కార్యక్రమంలో డాక్టర్ ప్రణీత్, కళావతి పిహెచ్ఎల్, సుందర్ నాయక్, ఫార్మసిస్ట్ నవీన్, హెల్త్ సూపర్వైజర్లు, నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, కార్యాలయ సిబ్బంది చందనవెల్లి గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఎక్స్‌పీరియమ్ ఎకో పార్క్ చూసి ముగ్ధులైన మిస్ వరల్డ్ మోడల్స్

- **అతిథులకు ఎకో పార్క్ ప్రత్యేకతలు వివరించిన యజమాని రాందేవ్‌రావు**
- **చిన్నారులతో కలిసి మొక్కలు నాటిన మోడల్స్**

**శంకర్ పల్లి మే 16(ప్రజాక్షేత్రం):** మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా ఇవాళ పలువురు మిస్ వరల్డ్ పోటీదారులు హైదరాబాద్ చిలుకూరు సమీపంలోని ఎక్స్‌పీరియమ్ ఎకో పార్క్‌ను సందర్శించారు. మిస్ వరల్డ్ పోటీల కోసం వచ్చిన అందాల భామలు పార్క్ అందాలను వీక్షించారు. దేశ, విదేశాల నుంచి సేకరించిన అరుదైన జాతి మొక్కలు, వాటి ప్రత్యేకతల గురించి పార్క్ యజమాని రాందేవ్ రావు వారికి వివరించారు. అద్భుతంగా తీర్చిదిద్దిన పార్క్‌ను, అందులో ఉన్న అరుదైన మొక్కలు, అద్భుతమైన శిల్పాలను, థీమ్ మోడల్స్‌ను చూసి ముద్దుగుమ్మలు మంత్రముగ్ధులయ్యారు. ఎకో పార్క్ అందాల మధ్య అందాల భామలు సెల్ఫీలు తీసుకుంటూ ఎంజాయ్ చేశారు. అక్కడి చిన్నారులతో కలిసి మొక్కలు నాటారు. జనవరిలో ప్రారంభమైన ఈ పార్క్ 150 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దేశ, విదేశాలకు చెందిన 85వేల వృక్షజాతులు, థీమ్ పార్కులతో రాందేవ్ రావు దీనిని ఏర్పాటు చేశారు. ఇక్కడి చెట్లు, మొక్కల ఖరీదు రూ. లక్ష నుంచి మూడున్నర కోట్ల వరకు ఉన్నాయి. ఇందులో ఉన్న శిల్పాల విలువ కూడా రూ.5 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఖరీదు చేస్తాయి. ఇందులో అడ్వెంజర్ పార్క్, స్నో పార్క్, ఫొటో ఫ్రెండ్లీ జోన్ అంటూ ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి.



## ఆలూర్ లో ఇందిరమ్మ ఇళ్లకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ

**నిజామాబాద్, మే16(ప్రజాక్షేత్రం):** ఆలూర్ మండల కేంద్రంలో శుక్రవారం 87 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డిని,ఆలూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్,పంచాయతీ కార్యదర్శి రాజలింగం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంజీవ్,భాస్కర్, నారాయణ,చిరంజీవి,వైయస్ మల్లారెడ్డి,నవనీత్,గంగారెడ్డి, లబ్ధిదారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆలూర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నిజామాబాద్, మే16(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 19931994 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సి పూర్తి చేసుకున్న విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా పురస్కరించుకున్నారు. తమకు విద్య బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగతం పలికి పూల మాలతో పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతోసత్కరించి మెమొంట్ అందజేశారు. గత 31 సంవత్సరాల క్రితం చదువుకున్న పాఠశాలను ఉపాధ్యాయులను తోటి మిత్రులను గుర్తు చేసుకుంటూ ఆనందపడ్డారు. కొంతమంది గురువులు తోటి విద్యార్థులు భౌతికంగా దూరమైనందుకు మౌనం పాటించారు.ఈ సందర్భంగా గురువులు విద్యార్థులు ఇన్ని సంవత్సరాలు తర్వాత కలుసుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.పాత చిరు జ్ఞాపకాలను నెమర వేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ శంకర్,రాజేందర్,దామోదర్, శ్యామ్ మనోహర్, గోవర్ధన్,నారాయణ,ఏ శంకర్,భూమయ్య, హాజరయ్యారు. విద్యార్థులు కళ్లెం మోహన్ జుమ్మాజీ శ్రీనివాస్,కల్లెడ శ్రీను,సుభాష్, మూడ శ్రీను,ఎల్లాగౌడ్,గుజ్జుల రవీందర్,భాస్కర్, సుధాకర్, గంగామణి,సంగీత,విజయ,లలిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## రాంగ్ పార్కింగ్ లో ఉన్న వాహనాలకు చలానా విధించిన ట్రాఫిక్ పోలీసులు

**విశాఖపట్నం,మే 16(ప్రజాక్షేత్రం ):**

నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ అమ్మి నాయుడు,ఎస్సై వాణిశ్రీ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్లో రోడ్డుకు ఇరువైపులా రాంగ్ పార్కింగ్ లో ఉన్న వెహికల్స్ కు పలుమార్లు చెప్పిన వినకపోవడంతో రాంగ్ పార్కింగ్ లో ఉన్న వాహనాలకు చలానా విధించడం జరిగింది.




## యూజేఎఫ్ హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**పాడేరు, మే 16(ప్రజాక్షేత్రం):** ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఆరు జిల్లాల జర్నలిస్టుల ఫోన్ నెంబర్లతోకూడిన హ్యాండ్ బుక్ ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ అన్నారు.శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో దినేష్ కుమార్ యూజేఎఫ్ హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించారు. యూజేఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు,ఏపియుడబ్ల్యూజే విశాఖ జిల్లా అధ్యక్షులు కే.రాము మాట్లాడుతూ యూజేఎఫ్ ప్రెసిడెంట్ డాక్టర్.ఎం.ఆర్.ఎన్ వర్మ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు వివరించారు.పార్లమెంటు సభ్యులు గుమ్మా తనూజ రాణి యూజేఎఫ్ హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ గోవిందరాజులు,యుజెఎఫ్ కోఆర్డినేటర్ హరనాథ్,అల్లూరి జిల్లా ప్రతినిధి సూర్యారావు, చింతపల్లి ప్రతినిధులు ఆనందరాజు,అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



## అనంతసాగర్ రైతు వేదిక లో భూభారతి దరఖాస్తుల స్వీకరణ.

**కొండాపూర్,మే 16 (ప్రజాక్షేత్రం):**

భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతిలో రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తులు తక్షణమే అందజేసే వెంటనే పరిష్కారం చూపిస్తామని భూభారతి పైలెట్ ప్రాజెక్టు తహసీల్దార్ రవీందర్,కాంగ్రెస్ నాయకులు గురురాజ్,అనిల్ కుమార్ అన్నారు.శుక్రవారం అనంతసాగర్ లోని రైతు వేదికలో భూ భారతిపై అవగాహన సదస్సు కల్పించి రైతుల నుండి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జుబేర్,ఆర్ ఐ రాంచందర్,పంచాయితీ కార్యదర్శి ఇందిర,కాంగ్రెస్ నాయకులు జైపాల్,రైతులు తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ,రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- అకాల వర్షా లకు రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

**కొండాపూర్,మే16 (ప్రజాక్షేత్రం):** ధాన్యం కొనుగోళ్లు,కొనుగోలు కేంద్రాల నిర్వహణ,ధాన్యం రవాణాలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హెచ్చరించారు.శుక్రవారం కలెక్టర్ కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామంలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం,జొన్నల కొనుగోలు కేంద్రాలను సందర్శించి,నిర్వహణపై తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో అకాల వర్షాల దృష్ట్యా రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు.వర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా, నాణ్యత కోల్పోకుండా నిర్ధిష్ట చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తారుపాళాలు (టార్పాలిన్లు), గన్ని సంచులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు,ఐకెపి, శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దిష్ట మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని,గన్ని సంచులు,టార్పాలిన్లు వంటి అవసరమైన సామగ్రిని ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు.కేంద్రాలలో నిల్వ చేసిన ధాన్యాన్ని తక్షణమే రవాణా చేయాలని, రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ట్రాక్టర్లు, లారీల వినియోగానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తేమ శాతం కొంచెం ఎక్కువగా వున్నా ధాన్యాన్ని తీసుకోవాలని రైస్ మిల్లర్లకు,డీలర్లకు సూచించారు. ధాన్యం కొనుగోలు అనంతరం రైతుల ఖాతాలలో నేరుగా డబ్బులు జమయ్యేలా ఆన్‌లైన్‌లో ఖాతా వివరాలు సమర్థవంతంగా నమోదు చేయాలని,వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తడిసిపోకుండా ధాన్యాన్ని తక్షణమే తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రవాణా ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తుగా రవాణా ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. అదే కేంద్రంలో నిర్వహిస్తున్న



జొన్నల కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జొన్నలకు ఏం.ఎస్.పి ద్వారా గిట్టుబాటు ధర రూ.3371 అందిస్తోందని,ఇది మార్కెట్లో రైతులకు వస్తున్న ధరతో పోలిస్తే రూ.1400 అధికమని తెలిపారు. ప్రతి ఎకరాకు 14 క్వింటాళ్ల మేరకు జొన్నలు కొనుగోలు చేస్తున్నందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్,ఆర్‌డీఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్,డిప్యూటీ తాసిల్దార్ ప్రదిప్,ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు కొండాపూర్ ఎంపీటీసీ నరసింహారెడ్డి,ఆర్ఐ రాజు,పి.ఎ.సి.ఎస్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరంలో పుట్టపాక చేనేత వస్త్రాల స్టాల్ ను సందర్శించిన ఐటీ మినిస్టర్

**నారాయణపురం,మే 16 (ప్రజాక్షేత్రం):**

కాళేశ్వరంలో జరుగుతున్న 12 రోజుల సరస్వతీ నది పుష్కరాలలో భాగంగా రెండవ రోజు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ పరిశ్రమ, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఇక్కడ ఏర్పాటు చేసిన పుట్టపాక కు చెందిన భాస్కర్ హ్యాండ్లూమ్స్ చేనేత వస్త్రాల స్టాల్ ను సందర్శించారు. మంత్రి చేనేత వస్త్రాల ధరలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ పెండింగ్ బిల్స్ విడుదల చేయమని మరియు చేనేత రుణ మాఫీని త్వరితగతిన చేయమని పుట్టపాక మాజీ సర్పంచ్ సామల భాస్కర్ విన్నవించారు.దానికి మంత్రి స్పందించి ముఖ్యమంత్రి గారితో మాట్లాడి త్వరితగతిన విడుదల చేస్తామని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ తదితర ముఖ్య నాయకులు హాజరైయ్యారు. తెలంగాణ రాష్ట్ర మహిళా పద్మశాలి సంఘం విభాగం ఉపాధ్యక్షులు శ్రీమతి సామల విజయలక్ష్మి భాస్కర్ దంపతులు స్టాల్ లో చేనేత వస్త్రాలను విక్రయిస్తున్నారు. వీరితో పాటు రాపోలు బాలసుబ్రమణ్యం మాధవి దంపతులు,పానుగంటి వెంకట్రావు పాల్గొన్నారు.



## రెడ్ల రాపాక గ్రామంలో ఫోటో స్టూడియో ప్రారంభం

**వలిగొండ,మే 16(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రాపాక గ్రామంలో నూతనంగా సుమన్ డిజిటల్ ఫోటో స్టూడియో తల్లితండ్రులు జువ్వగాని నరసింహ,వజ్రమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. షాపు ప్రొప్రైటర్ జువ్వగాని సుమన్ కృష్ణవేణి మాట్లాడుతూ మా వద్ద ఫోటోగ్రఫీ వీడియో గ్రాఫర్ మిక్సింగ్ అండ్ ఎడిటింగ్ అవుట్ స్టోర్ షూటింగ్ వెడ్డింగ్ షూటింగ్ ఆల్బమ్ డిజైనింగ్ డ్రోన్ లెడ్వాల్ అందుబాటులో కలవు.గ్రామ,మండలు ప్రజలకు వివాహ శుభకార్యములకు అందుబాటులో ఉంటాయి, అని అన్నారు.ఈ అవకాశం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాశం సత్తిరెడ్డి,నోముల మల్లేశం,పంతంగి కృష్ణయ్య, జువ్వగాని శ్రీహరి,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.




## రెవెన్యూ సేవల్లో పారదర్శకత, వేగాన్ని పెంచాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

**కొండాపూర్,మే 16 (ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలులో పారదర్శకత, సమర్థత,వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.శుక్రవారం కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియ,విధానాలను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూభారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూభారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని, దానికి అనుగుణంగా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు భూమి సంబంధిత సర్టిఫికెట్లు, రికార్డులు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే మా ప్రథమ లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి రెవెన్యూ అధికారిపై ఉందని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు భూభారతి రెవెన్యూ టీం లీడర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.గ్రామాల స్థాయిలో రెవెన్యూ సేవల అమలుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూభారతి ప్రక్రియలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి,వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు.భూభారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంతరాలుంటే ,వాటికి సంబంధించి నోటీసులు జారీ చేయడం ,ఏడు రోజులలోపే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఏడు రోజులలోపారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూభారతి చట్టం అమలులో ఏదైనా అలసత్వం ఉండకూడదని,పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వ భూములపై ఆక్రమణలు, దుర్వినియోగాలను గుర్తించేందుకు మండల సర్వే టీమ్‌లు యాక్టివ్‌గా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల జాబితాను సిద్ధం చేయాలనీ అన్నారు.భూభారతి పథకం ద్వారా భూసంబంధిత సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గాలను రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని,ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి,తహసీల్దార్ అశోక్,ఆర్.ఐ రాజు ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు,కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి నీరు రోడ్డు పాలు....

**అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**మండల కార్యదర్శి సిర్పంగిస్వామి**

**వలిగొండ,మే 16(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం గోదావరి జలాల పైపు 15 రోజులుగా నీరు వృధాగా రోడ్డుపైన పారుతున్న పట్టించుకోని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని వెంటనే పైపులీకేజీని అరికట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగిస్వామి మరియు పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహలు డిమాండ్ చేశారు.15 రోజులుగా పైపులైను పగిలి పాత ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లే రోడ్డు మార్గంలో గోదే బిక్షపతి ఇంటి వద్ద వృధాగా రోడ్డుమీద పారిపోతున్న లీకేజీని చూశారు. అధికారులు పట్టించుకోకపోవడం విధుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.వెంటనే అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.37 గ్రామ పంచాయతీలో ఉన్న మండలంలోని కృష్ణ గోదావరి జలాలకు చెందిన మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితి ఏర్పడ్డది అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు మండల కేంద్రంలో అందుబాటులో ఉండాలన్నారు.లేనిపక్షంలో ఆందోళన నిర్వహించవలసి వస్తదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కొండూరు సత్తయ్య,కాలనీవాసులు ధనుంజయ,పోలేపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## తుర్క కాశ కార్మికుల సమస్యలపై మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు కి వినతి పత్రం అందజేసిన బడేసాబ్

**నారాయణపురం,మే 16(ప్రజాక్షేత్రం** తెలంగాణ తుర్క కాశ కార్మికుల సమస్యలను ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ తరఫున అసెంబ్లీలో గళం విప్పి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావునీ హైదారాబాద్ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం బడేసాబ్ హరీష్‌రావు తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తుర్క కాశ కార్మికులు అతి పేదరికంలో ఉండి బండలు కొట్టుకుంటూ జీవితాన్ని అనుభవిస్తు కుటుంబాన్ని పోషించుకుంటూ కాలం వెళ్లదీసుకుంటున్నారు అని అన్నారు.వారి జీవితాలలో వెలుగులు నింపే ప్రయత్నం అసెంబ్లీ సమావేశాలలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మీ గలాన్ని విప్పి మా తుర్క కాశ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని తన్నీరు హరీష్‌రావునీ కోరడం జరిగింది.తుర్క కాశ సమస్యలు విన్న మాజీ మంత్రివర్యులు హరీష్ రావు బడేసాబ్ తో మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ సమావేశాలలో తుర్క కాశ కార్మికుల సమస్యలపై మా గొంతు విప్పి కార్మికులకు కార్మిక కుటుంబాలకు అభివృద్ధి జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని భరోసా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు షేక్ పాషా, పుర్లకుంట జానీ తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకకు హాజరైన మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అందే నరేష్ యాదవ్

**నారాయణపురం,మే 16(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన క్రీ.శే నీళ్ల సత్తయ్య భార్య నీళ్ల సాలమ్మ కుమారుడు నీళ్ల రమేష్ రజిత వివాహ వేడుకలలో సంస్థాన్ నారాయణపురం యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అందే నరేష్ యాదవ్ అలాగే వారి మిత్రబృందం కలిసి వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మారగోని శంకర్,అంతటి స్వామి,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు సిలివేరు సైదులు,జర్నలిస్ట్ క్యూ న్యూస్ రిపోర్టర్ గంగాపురం సాయి గౌడ్,సిలివేరు శ్రీశైలం,దాసు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మరికాసేపట్లో పెళ్లి

- వేరే యువతితో పెళ్లి కుమారుడు జంప్
- పెళ్లి మండపంలో మరికాసేపట్లో పెళ్లి
- ప్రియురాలితో వరుడు జంప్
- కంగుతిన్న వధువు కుటుంబీకులు
- కరీంనగర్ జిల్లాలో జరిగిన సంఘటన

**కరీంనగర్ బ్యూరో మే 16(ప్రజాక్షేత్రం):** పెళ్లి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మరి కాసేపట్లో వివాహం. బంధువులు, మిత్రులు కల్యాణ మండపానికి చేరుకున్నారు. ఇంతలోనే పెళ్లి కుమారుడు తన ప్రియురాలితో పెళ్లి చేసుకొని వెళ్లిపోయాడన్న వార్త ఒక్కసారిగా అందరినీ షాక్‌కు గురి చేసింది. ఇదేదో సినిమాలో స్క్రిప్ట్ అనుకుంటే పొరపాటే నిజంగా కరీంనగర్ జిల్లాలో జరిగిన సంఘటన. పెళ్లికుమార్తె బంధువులు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ వెళ్లి తమకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నారు. బాధిత యువతి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన మధుకర్ రెడ్డి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అదే మండలానికి చెందిన ఓ యువతితో పెద్దలు వివాహం నిశ్చయించారు. వివాహం సమయంలో ఇరవై గుంటల భూమి, రూ.10 లక్షల బంగారం ఇచ్చేందుకు యువతి కుటుంబీకులు ఒప్పుకున్నారు. ముందుగా వరుడి కుటుంబీకులు రూ.6 లక్షల నగదును కట్నంగా తీసుకున్నారు. ఇవాళ మండలంలోని ఓ కల్యాణ మండపంలో పెళ్లి జరగనుండగా, గురువారం పెళ్లికుమారుడు వేరే అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఆ పెళ్లి ఫొటోలను పెళ్లికుమార్తె తరపు వాళ్లకు పంపాడు. దీంతో తాము అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాత ఇలా జరగడం ఏంటని ఆందోళనకు గురయ్యారు. తాము మోసపోయామని వధువు కుటుంబీకులు న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. వరుడు, అతడి తల్లిదండ్రులు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇదిలా ఉంటే ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఎటువంటి కేసు నమోదు కాకపోవడం గమనార్హం.

## పూలే, అంబేద్కర్ ఆశయ సాధన కృషి చేస్తున్న అడ్వకెట్ రాజు

**గజ్వేల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్**
**బొగ్గుల చందు**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే16 (ప్రజాక్షేత్రం):** విద్యతోనే మన జీవితం ఉన్నతంగా మార్చుకోవచ్చు అన్న పూలె,అంబెద్కర్ ఆశయాన్ని నిజం చేయడానికి విద్యకు పెద్ద పీటలు వేస్తున్న టి రాజు ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంధాలయల ఏర్పాటుతో పాటు,తన ఇంటిలోనే గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసి వివిధ పోటీ పరీక్షలకు సన్నిద్ధం అవుతున్న నిరుపేద నిరుద్యోగులకు పుస్తకాలు,వసతులు ఏర్పాటు చేస్తున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపిన గజ్వేల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు నిజమైన అంబేద్కర్ ఆశయ సాధకుడు టి రాజు. విద్యకు పెద్ద పీట వేద్దాం, మన భావి భారత యువతరానికి మంచి జీవితాన్ని అందుకోవకడానికి మార్గం చూపిద్దాం. విద్యనే మన భవిష్యత్తు, మన దేశ భవిష్యత్తు స్వర్ణమయం చేస్తుందని మనం గుర్తిద్దాం అన్నారు.



# పోడు భూములకు ఇక మహర్దశ!

- ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం
- పోడు భూములను వ్యవసాయానికి యోగ్యంగా మార్చేందుకు సర్కార్ ప్లాన్
- ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం
- సేద్యం చేస్తున్న రైతులందరికీ సోలార్ పంపుసెట్ల ద్వారా నీటివసతి

**తెలంగాణ బ్యూరో మే 16(ప్రజాక్షేత్రం):** రాష్ట్రంలో పోడు భూములను వ్యవసాయ యోగ్యంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని రూపొందించింది. పోడు భూముల్లో వ్యవసాయం చేస్తున్న అన్నదాతలందరికీ రానున్న ఐదు సంవత్సరాల్లో సోలార్ పంపుసెట్ల ద్వారా నీరందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు ఒక్కో యూనిట్‌కు రూ.6 లక్షల చొప్పున ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి నుంచి రూ.12,600 కోట్లు ఖర్చు చేయనుంది. మొదటగా రూ.600 కోట్లు. అనంతరం ఒక్కో సంవత్సరానికి రూ.3,000 కోట్ల చొప్పున ఖర్చు చేయనుంది. ఈ నెల 18న నాగర్కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు ఈనెల 18న ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇవన్నీ చేసిన తర్వాతే నీటి వసతి : మండలాల వారీగా ఈనెల 25 వరకు అర్హులైన ఎస్టీ రైతులను గుర్తించాలి. జూన్ 10 వరకు క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన, భూగర్భ జలాల సర్వే, ఇతర అంచనాలు రూపొందించాలి. జిల్లాస్థాయిలో ఈ నెల 30 నాటికి సర్వే, ఇతర పనులకు టెండర్లు పిలుస్తారు. అనంతరం ఖరారు చేస్తారు. జూన్ 25 నాటికి ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఇన్‌ఛార్జి మంత్రి అనుమతితో పనులు అప్పగించాలి. జూన్ 26 నుంచి 2026 మార్చి 31 వరకు భూముల అభివృద్ధి, బోరుబావుల తవ్వకం, సోలార్ పంపుసెట్లను అధికారులు ఏర్పాటు చేస్తారు. తర్వాత ఉద్యాన పంటల అభివృద్ధి పనులు చేస్తారు. వాటి యూనిట్ల వినియోగపత్రాలను ప్రభుత్వానికి సమర్పిస్తారు. అటవీ హక్కుల చట్టం(2006) కింద 6.69 లక్షల ఎకరాలపై 2.30 లక్షల మంది ఎస్టీ రైతులకు పోడుపట్టాలు మంజూరయ్యాయి. 2.10 లక్షల మంది రైతుల 6 లక్షల ఎకరాల భూములకు విద్యుత్తు సదుపాయం లేదు. వీటికి పూర్తి రాయితీతో సోలార్ పంపుసెట్లు ఏర్పాటుచేసి, నీరందిస్తారు.




రెండున్నర ఎకరాల కన్నా ఎక్కువ భూమి ఉంటే సింగిల్ యూనిట్‌గా పరిగణిస్తారు. అంతకు తక్కువ భూమి ఉంటే పక్కనే ఉండే 25 మంది రైతులతో బోర్‌వెల్ యూజర్ గ్రూపుగా ఏర్పాటు చేసి నీటి వసతి కల్పిస్తారు. ఇది సాధ్యం కాకుంటే ఓపెన్‌వెల్ గ్రూప్ ఏర్పాటు చేస్తారు. జిల్లాస్థాయిలో పథకం అమలు, కొనుగోళ్ల కమిటీకి కలెక్టర్ ఛైర్మన్‌గా ఉంటారు. అధిక విస్తీర్ణంలో పోడు భూములున్న భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, ఖమ్మం, ములుగు, నిర్మల్, కామారెడ్డి, నల్గొండ, వరంగల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, నాగర్‌కర్నూల్‌లను ప్రత్యేక జిల్లాలుగా గుర్తించారు. తక్కువ విస్తీర్ణంలో భూములున్న జిల్లాలను సమీపంలోని ఇతర జిల్లాలతో కలిపి 5 నోడల్ జిల్లాలుగా ప్రకటించారు.




## కన్న కూతురిపై తండ్రి అత్యాచారం ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ బెదిరింపు!

- పదేళ్ల కూతురిపై తండ్రి అత్యాచారం
- పోక్సో చట్టం కింద కేసు నమోదు

**రాజస్థాన్ మే 16(ప్రజాక్షేత్రం):** కంటికి రెప్పలా కాపాడాల్సిన ఓ తండ్రి, తన పదేళ్ల కూతురిపైనే అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటన రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, అజ్మీర్‌లో బాధితురాలి తల్లిండ్రులు కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. కౌన్సిలింగ్ సమయంలో తండ్రి తనతో అసభ్యకరంగా ప్రవర్తించేవాడని బాధితురాలు చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అది కూడా తన తల్లి పనికి వెళ్లినప్పుడు అలా చేసేవాడని తెలిపింది. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని బాధితురాలని బెదిరించినట్లు చెప్పింది. ఈ ఘటనపై రాజస్థాన్ మహిళ కల్యాణ్ మండల్ కో ఆర్డినేటర్ బాధితురాలి తరపున పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోక్సో చట్టం కింద నిందితుడిపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారని పోలీసులు తెలిపారు. దర్యాప్తు పూర్తి అయిన తర్వాతే నిందితుడిని అరెస్ట్ చేస్తామని పేర్కొన్నారు. ఈ ఘటనపై రాజస్థాన్ మహిళా కల్యాణ్ మండల అధికారిణి మాట్లాడుతూ బాధితురాలికి కౌన్సిలింగ్ ఇచ్చినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చినట్లు చెప్పారు.




## పర్యావరణ సమతుల్యత పాటిస్తూనే పారిశ్రామికాభివృద్ధి

- ఎంఎస్ఎంఈ పార్కులు, హరిత ఇంధన ప్రాజెక్టుల రూపకల్పన,స్వర్ణాంధ్ర లక్ష్య సాధన దిశగానే కార్యాచరణ
- సస్టైనబిలిటీ సమ్మిట్ - 2025 సదస్సులో ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి అద్వితీయ చోదక శక్తి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్టణం,మే 16(ప్రజాక్షేత్రం):** పర్యావరణ పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూనే పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని, ఆ దిశగా అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని, పర్యావరణ సమతుల్యత పాటిస్తున్నామని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ,సెర్ప్, ఎన్.ఆర్.ఐ. శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు.సీఐఐ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విశాఖపట్టణం నోవాటెల్ హోటల్లో శుక్రవారం జరిగిన సస్టైనబిలిటీ సమ్మిట్ 2025లో ముఖ్య అతిథిగా భాగస్వామ్యమయ్యారు. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దేశాల మేరకు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర సాధనలో కీలకంగా వ్యవహరిస్తున్నామని,దానికి అనుగుణంగా ప్రతి మూడో శనివారం పరిసరాల పరిశుభ్రతను చేపడుతున్నామని వివరించారు.క్లీన్ అండ్ గ్రీన్ ఆంధ్రప్రదేశ ఆవిర్భావానికి అడుగులు వేస్తున్నామని, వాతావరణ సమతుల్యతను పాటిస్తూ అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నామని ఉద్ఘాటించారు.దానిలో భాగంగానే 4.0 ఎంఎస్ఎంఈ పాలసీని రూపొందించామని, ఒన్ ఫ్యామిలీ ఒన్ ఎంటర్ప్రెన్యూర్ కాన్సెప్ట్‌కు ప్రాధాన్యత ఇస్తూ తగిన సహాయ,సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో గ్రీన్ ఫీల్డ్ ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పుతున్నామని మంత్రి గుర్తు చేశారు.సోలార్,పంప్డ్ ఎనర్జీ,బయో ఇంధన వనరులతో కూడిన 20 గిగావాట్ల విద్యుత్ ఇంధన వనరుల ఉత్పత్తికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, ప్రత్యేక ప్రాజెక్టుల రూపకల్పనలో కార్యసాధనలోకి పేర్కొన్నారు. సర్క్యులర్ ఎకానమీ, సస్టైనబిలిటీ డెవలప్మెంట్, పర్యావరణహిత తదితర ఉద్దేశాలకు ప్రాధాన్యత ఇస్తూ స్వర్ణాంధ్ర @ 2047 సాధనకు అవిరళ కృషి చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఉద్ఘాటించారు.

**విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి చోదక శక్తి జిల్లా కలెక్టర్**

విశాఖపట్టణం ఎన్నో విశిష్టతలు కలిగి ఉన్న నగరమని,ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఇదొక చోదక శక్తి అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అభివర్ణించారు.రాష్ట్రంలోనే కాకుండా,దేశ ఆర్థిక వ్యవస్థలో, జీడీపీ రేషియోలో కూడా విశాఖపట్టణం కీలకపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సువిశాలమైన తీరం, ఉత్పాదకత కలిగిన మావన వనరులు ఉన్నాయని గుర్తు చేశారు.పారిశ్రామిక అభివృద్ధికి, పాలసీలకు అనుగుణంగా జిల్లాలో చర్యలు చేపడుతున్నామని చెప్పారు.భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నీటి సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, ధాన్ ఫౌండేషన్ సహాయంతో ఇప్పటికే పలు పనులు చేశామని గుర్తు చేశారు.తీర ప్రాంత రక్షణకు,అర్బన్ ఫ్లడ్ మేనేజ్మెంటుకు తగిన చర్యలు చేపడుతున్నామని,సుమారు రూ.200 కోట్లతో వివిధ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు.ఇప్పటికే ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ను నెలకొల్పామని తెలిపారు. లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంటుకు ప్రాధాన్యత ఇస్తున్నామని,గ్రీన్ విశాఖ మిషన్ లో భాగంగా మిలియన్ మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించామని, గ్రీన్ కవరేజ్ 28 నుంచి 33 శాతానికి తీసుకెళ్తామని కలెక్టర్ పేర్కొన్నారు.పచ్చదనం పెంపులో పాఠశాల విద్యార్థులను భాగస్వామ్యం చేస్తామని,ప్రతి ఒక్కరి చేతా మొక్కలు నాటిస్తామని చెప్పారు.దీనిలో పోర్టు, హెచ్పీసీఎల్,ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటున్నామని గుర్తు చేశారు.రానున్న మూడు నాలుగు సంవత్సరాల్లో అద్భుతమైన మార్పులు చోటు చేసుకుంటాయని అన్నారు. స్వర్ణాంధ్ర @ 2047 సాధనలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పలు చర్యలు చేపడుతున్నామని ,ప్రతి మూడో శనివారం ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, పారిశ్రామిక ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో సీఐఐ ప్రతినిధులు గన్నమనేని మురళీ కృష్ణ,ఎస్.నరేంద్ర కుమార్,డా. పి.రాంబాబు, థాకూర్ ఎస్. పెర్వానీ, నారాయణరాజు తదిరులు పాల్గొన్నారు.



## సమాజ హితమే జర్నలిస్టుల లక్ష్యం

**యూజెఎఫ్ డైరీ ఆవిష్కరణలో అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎల్. మోహన్ రావు**

**అనకాపల్లి,మే 16(ప్రజాక్షేత్రం):** సమాజ హితమే ధ్యేయంగా జర్నలిస్టులు పనిచేస్తారని, అంకితభావం,దృఢ సంకల్పంతో అనేక ఒత్తుడులను ఎదుర్కొని ప్రభుత్వాలకు,ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమని అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎల్.మోహన్ రావు అన్నారు. ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ (యూజెఎఫ్) అధ్యక్షులు ఎం.ఆర్.ఎం వర్మ సారథ్యంలో రూపొందించిన డైరీ, పాకెట్ బుక్ ను శుక్రవారం ఎస్పీ కార్యాలయ ఆవరణంలో అడిషనల్ ఎస్పీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సమస్యలపై యూజేఎఫ్ చేస్తున్న కృషి అద్భుతమని అన్నారు. జర్నలిస్టులు కేవలం వార్తలకే పరిమితం కాకుండా ప్రశ్నించలేని ప్రజల పక్షాన వార్తా కథనాల ద్వారా నిలబడుతున్న యూజెఎఫ్ ప్రతినిధులను అభినందించారు.యూజేఎఫ్ విశాఖ యూనిట్ అధ్యక్షులు, ఏపియుడబ్ల్యూజే విశాఖ జిల్లా అధ్యక్షులు కే. రాము మాట్లాడుతూ యూజేఎఫ్ అధ్యక్షులు డాక్టర్.ఎం.ఆర్.ఎన్. వర్మ సామాజిక స్పృహతో దశాబ్ద కాలానికి పైగా నిర్వహించిన కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో యూజేఎఫ్ సమన్వయకర్త డి. హరనాథ్, అనకాపల్లి జిల్లా జర్నలిస్టులు భీమరశెట్టి వెంకటేష్,షేక్ షాంద్ భాష,కాండ్రేగుల మోహన్ బాబు,పైలా రామారావు,బయ్యా కొండలరావు,ఈ షణ్ముఖ, మొల్లేటి గంగాధర్,గంటా శ్రీనివాసరావు ,పొలిమేర నాగ శ్రీను,కోరుబిల్లి గణేష్,సింగర్ రాజు,బోని గణేష్,వై.నాగు, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**చౌటుప్పల్,మే 16(ప్రజాక్షేత్రం):**

చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామంలోని వార్డ్ ఆఫీస్ వద్ద మండల వ్యవసాయ అధికారి శ్రీ ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం గౌరవ డైరెక్టరేట్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బలరాం సార్ మాట్లాడుతూ వరిలో పత్తి పంటలలో తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. మరియు రసాయన ఎరువులను కొనుగోలు చేసిన తర్వాత రసీదులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించడం జరిగింది. అలాగే రైతులకి మండల వ్యవసాయ అధికారుల యొక్క సలహాలను సూచనలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శాస్త్రవేత్తలు డా.కృష్ణ మాట్లాడుతూ వరిలో నూతన వంగడాలను వాడాలని అందులో నాలుగు నెలల వంటకాలం కలిగిన రకాలను వాడాలని సూచించారు.వరికి యూరియాను మూడు దఫాలుగా వేయాలని,పత్తిలో నాలుగు దఫాలుగా వేయాలని సూచించారు.శాస్త్రవేత్త డా.స్పందన మాట్లాడుతూ వరిలో సాగునీటిని అవసరం మేరకే వాడాలని,పిలక దశ వరకు ఆరుతడిగా నీటిని ఇవ్వడం వల్ల ఎక్కువ పిలకలు వచ్చి దుబ్బు ఎక్కువగా వచ్చి దిగుబడి కూడా అధికంగా వస్తుందని సూచించడం జరిగింది.వీలైనంతగా పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు.శాస్త్రవేత్తలు వ్యవసాయంలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతుల మరియు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం ఎరువులు పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరిచుకోవటం సాగునీటిని ఆదా చేసే మార్గాలను మరియు పంట మార్పిడి చెట్లను పెంచుట వరి పత్తి మరియు కంది పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి,మేలైన విత్తన వంగడాల గురించి పూర్తి సమాచారం వివరించడం జరిగింది.చౌటుప్పల్ ఏఎంసి చైర్మన్ సీజనకు ముందే మహోత్తరమైన మంచి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా మంచి పరిణామం, శాస్త్రవేత్తలే రైతుల దగ్గరికి వచ్చి చేసే ఇటువంటి ప్రోగ్రాం రైతులకు బాగా ఉపయోగపడుతుంది. గతంలో తంగేడు,జిల్లేడు ఆకులను వేసి కలియదున్ని భూసారాన్ని కాపాడుకునేవారు.ఇప్పటి పరిస్థితులుకు అనుగుణంగా జీలుగా జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులని ముందే కలియదున్ని భూసారాన్ని కాపాడాలి అని సూచించారు. కలుపు మందులకు బదులుగా కలుపుతీస్తేనే రైతులకు బాగా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రాప్.. అక్కను ప్రేమించాడు.. చెల్లెలు కావాలన్నాడు

**మేడ్చల్, మే 16(ప్రజాక్షేత్రం):** ప్రేమ పేరుతో చాలా మంది ఆడపిల్లలు మోసపోతూనే ఉన్నారు. సోషల్ మీడియాలో పరిచయాలు ప్రేమకు దారి తీస్తున్నాయి. కానీ ఆ ప్రేమ ఎంతో కాలం నిలబడని పరిస్థితి. ప్రేమిస్తున్నానంటూ యువతులను మోసం చేస్తున్నారు. అంతేకాకుండా వారితో అత్యంత సన్నిహితంగా దిగిన ఫోటోలు, వీడియోలతో బ్లాక్ మెయిల్‌కు కూడా పాల్పడుతున్నారు. ఈ ఊబిలో నుంచి బయటపడే మార్గం లేక కొందరు యువతులు ప్రాణాలు తీసుకుంటున్నారు. ఘట్‌కేసర్‌లో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. మైనర్‌ను ట్రాప్ చేసిన ఓ యువకుడు.. ఆమెను బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి భారీగా బంగారం వసూలు చేశాడు. ఇంతటితో ఆగకుండా అతడు చేసిన మరో పనితో ఆ మైనర్ బలవన్మరణానికి యత్నించింది. ఇంతకీ ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం. ఘట్‌కేసర్‌లో దారుణం జరిగింది. ప్రేమ పేరుతో మైనర్‌ను ఓ యువకుడు ట్రాప్ చేశాడు. అతడి వేధింపులు తాళలేక బాధితురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఔషాపూర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. అవినాష్‌రెడ్డి అనే యువకుడు ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ మైనర్‌తో పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమకు దారి తీసింది. ఈ క్రమంలో ఇద్దరు కలుసుకుని ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు. ఆ తరువాత అవినాష్ రెడ్డి అసలు రూపం బయటపడింది. అక్కతో ప్రేమాయణం నడిపిన అతడి కన్ను చెల్లెలిపై పడింది. తనతో దిగిన ఫోటోలు, వీడియోలు చూపించి ప్రియురాలిని బెదిరించాడు. ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు తీసుకుని వస్తే ఫోటోలు, వీడియోలు డిలీట్ చేస్తానని నమ్మబలికాడు. దీంతో చేసేదేమీ లేక తప్పనిసరి పరిస్థితుల్లో ఇంట్లో నుంచి రహస్యంగా బంగారు ఆభరణాలు తీసుకుని అవినాష్ రెడ్డికి ఇచ్చింది. ఆ తరువాత ఫోటోలు, వీడియోలు డిలీట్ చేయమని కోరింది. ఖంగుతినాల్సిందే.. అందుకు అవినాష్‌రెడ్డి అంగీకరించకుండా మరో బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడు. 'నీ చెల్లిని తీసుకుచ్చి అప్పగించు' అని బెదిరించాడు. బంగారం, నగదు తెచ్చి ఇచ్చినప్పటికీ.. చెల్లెలు కావాలని అడగడటంతో మైనర్ తీవ్ర మనోవేదనకు గురైంది. చివరకు తనకు చావే శరణ్యమని భావించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే గుర్తించిన కుటుంబ సభ్యులు మైనర్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మైనర్ తండ్రి తిరుమల రెడ్డి పోలీసులను ఆశ్రయించాడు. తమ కుమార్తెలను ఇబ్బందులకు గురి చేసిన అవినాష్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




## తెలంగాణ రైతులకు అలర్ట్.. ఈనెల 23వ తర్వాత రైతు భరోసా..!!




**హైదరాబాద్ మే 16(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర రైతన్నలకు అలర్ట్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పై కీలక అప్డేట్ వచ్చింది. ఈనెల 23 తర్వాత రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు వేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో చాలావరకు రైతు భరోసా డబ్బుల పెండింగ్ ఉన్న సంగతి తెలిసిందే. అయితే పెండింగ్ లో ఉన్న రైతు భరోసా సహాయాన్ని--- ఈనెల 23 తర్వాత జమ చేసేందుకు రంగం సిద్ధం చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. ఇప్పటివరకు మూడున్నర ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందించింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇక ఈ నెల 23వ తేదీ తర్వాత నాలుగు ఎకరాలు, ఆపైన ఉన్నవారికి కూడా నగదు జమ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఇక ఈ రైతుబంధు కింద రెండు విడతల్లో 6000 రూపాయల చొప్పున 12000 ఇస్తున్నారు.

## ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్**



**చిన్నకోడూరు, మే, 16(ప్రజాక్షేత్రం):** బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్ కోరారు. శుక్రవారం రామంచ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈజీఎస్ పనులు నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి అక్కడ గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పిటిఎం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు జరుగుతున్న విద్యా బోధన, ఇతర కార్యక్రమాలను వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా మన గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలోనే విద్యార్థులను చదివించాలన్నారు. ప్రతి విద్యార్థి రోజు బడికి వచ్చేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పాఠశాల బోధన, మధ్యాహ్న భోజనం విషయంలో ఏమైనా లోపాలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. రామంచ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దాతల సహాయంతో ఆరేళ్లుగా నోట్ బుక్స్, స్టేషనరీ , ప్లేట్లు, గ్లాసులు, బ్యాగులు, వాటర్ బాటిల్స్ , స్పోర్ట్ డ్రెస్సులు, టై బెల్టులు, పరీక్ష ప్యాడ్స్, రిబ్బన్స్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్, యాదయ్య, లలిత, సునీత, నాగమణి, వాణి తదితరులు పాల్గొన్నారు.


WWW.PRAJAKSHETRAM.IN



# బిఆర్ఎస్‌లో ముసలం

- కల్వకుంట్ల కుటుంబంలో తారాస్థాయికి విభేదాలు
- ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

**హైదరాబాద్ మే 16(ప్రజాక్షేత్రం):** కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయని, బిఆర్ఎస్‌లో ముసలం మొదలైందని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఆరోపించారు. శుక్రవారం సీఎల్పీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ప్లీనరీలో హరీష్‌రావుకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఎప్పుడూ లేని విధంగా హరీష్ రావు ఇంటికి కెటిఆర్ వెళ్లి రెండు గంటలు చర్చలు జరపడం పలు అనుమానాలకు తావు ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. హరీష్ రావు ఇంట్లో జరిగిన వేడుకలకు గతంలో కెటిఆర్ కుటుంబం దూరంగా ఉందన్నారు. ఇప్పుడు అకస్మాత్తుగా హరీష్‌రావుపై కెటిఆర్‌కు ఎందుకు ప్రేమ వచ్చిందని ఆయన ప్రశ్నించారు. హరీష్‌రావు కొత్త పార్టీ ఏర్పాటు చేస్తొన్నట్లు విస్తృత ప్రచారం జరుగుతుం దని ఆయన ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబసభ్యుల మధ్య ఆధిపత్యపోరు జరుగుతోందని, రాజకీయ ఆధిపత్యం కోసం కొట్లాడుకుంటున్నారని ఆయన వెల్లడించారు. హరీష్‌రావుతో చర్చల మతలబు ఏమిటో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఆస్తి కోసం తల్లి అంత్యక్రియలను అడ్డుకున్న చిన్న కొడుకు

**హైదరాబాద్ మే 16(ప్రజాక్షేత్రం):**

కని పెంచి పెద్ద చేసిన తల్లి అంతిమ సంస్కారాలు ఘనంగా నిర్వహించాల్సిన కన్న కొడుకు ఆస్తి కోసం తల్లి అంతిమ సంస్కారలను అడ్డుకున్నాడు. ఈ ఘటన రాజస్థాన్ లో జైపూర్ సమీపంలో విరాట్ నగర్ ప్రాంతంలో ఈనెల 3న చోటుచేసుకుంది. కాగా ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వివరాలలోకి వెళితే.. విరాట్ నగర్ ప్రాంతానికి చెందిన మహిళ (80) అనారోగ్యంతో మృతి చెందింది.ఇప్పటి వరకు ఆమె బాధ్యతలు పెద్ద కొడుకు చూసుకున్నాడు. అయితే కుటుంబ పెద్దలు ఆమె శరీరంపై ఉన్న వెండి గాజులు, ఇతర బంగారు ఆభరణాలు పెద్ద కొడుకుకి అప్పగించారు. తల్లి ఆభరణాలలో తనకు వాటా ఇవ్వాలని చిన్న కుమారుడు పట్టుబట్టాడు. తనకు ఆభరణాల్లో వాటా ఇచ్చాకే తల్లి అంత్యక్రయలు నిర్వహించాలని లేకపోతే తల్లితో పాటు తనను చితిలో కాల్చి వేయండి అంటూ చితిపై పడుకొని బీభత్సం సృష్టించాడు. చివరకు ఆభరణాలు అతడికి ఇవ్వడంతో తల్లికి పెద్ద కొడుకు అంత్యక్రియలు నిర్వహించాడు.ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.



## భారతీయులపై కక్ష కట్టిన ట్రంప్ ?!

- అమెరికా నుంచి డబ్బుపంపితే ..బాదుడే!!
- ట్రంప్ సర్కార్ మరో వివాదాస్పద బిల్లు

**వాషింగ్టన్ మే 16(ప్రజాక్షేత్రం):** అమెరికాలోని వారు తమ కుటుంబసభ్యులకు పంపే డబ్బు పైనా ట్రంప్ కోత పెడుతున్నాడు. ఆమెరికా పౌరులు కానివారు విదేశాలకు చేసే చెల్లింపులపై 5 శాతం పన్ను విధించే కొత్త బిల్లును ట్రంప్ సర్కార్ ప్రతిపాదించింది. అమెరికా ప్రతినిధుల సభలో ప్రవేశ పెట్టిన కొత్త బిల్లు హెచ్ బి వీసాదారులు, గ్రీన్ కార్డు కలిగిన వారితో సహా అమెరికా పౌరులు కానివారు దేశం వెలుపలకు పంపే అన్ని చెల్లింపులపై 5 శాతం పన్ను విధించాలని ప్రతిపాదిస్తున్నది. ఈ బిల్లు చట్టం అయితే అమెరికా నివసిస్తున్న , పనిచేస్తున్న లక్షలాది మంది భారతీయులపై నేరుగా ప్రభావం చూపుతుంది. వారు క్రమం తప్పకుండా స్వదేశంలో ఉన్న తమ కుటుంబ సభ్యులకు డబ్బు పంపుతూ ఉంటారు. అమెరికా హౌస్ వేస్ అండ్ మీన్స్ కమిటీ ఓ నివేదికను ఇటీవల విడుదల చేసింది. 389 పేజీల నివేదికలో 327వ పేజీలో ఇటువంటి డబ్బు బదిలీలలో 5శాతానికి సమానమైన పన్ను తప్పని సరి చేసే నిబంధన దాగి ఉంది. కనీస పరిమితిని నిర్ణయించలేదు. అంటే పంపిన వారు అమెరికా పౌరుడు కాని పక్షంలో చిన్న లావాదేవీలపై కుడా పన్ను విధించబడుతుందని పేర్కొంది.నివేదిక ప్రకారం ఈ పన్నును బ్యాంకు లేదా డబ్బు బదిలీ చేసే రెమిటెన్స్ ప్రొవైడర్ బదిలీ సమయంలో వసూలు చేస్తారు. అయితే అమెరికా పౌరులకు ఈ నిబంధన వర్తించదు.

## గుజరాత్ సమాచార్ పత్రిక కోఫౌండర్ అరెస్ట్

**హైదరాబాద్ మే 16(ప్రజాక్షేత్రం):** గుజరాత్‌కు చెందిన ప్రముఖ పత్రిక గుజరాత్ సమాచార్ ఓనర్ బాహుబలి షాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేశారు. గుజరాత్ సమాచార్ ఆఫీసు పరిసరాల్లో తనిఖీలు నిర్వహించారు. లోక్ ప్రకాశన్ లిమిటెడ్ సంస్థకు ఆయన డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. బాహుబలి షా సోదరుడు శ్రేయాంశ్ షా.. గుజరాత్ సమాచార్ డెయిలీ పత్రికకు మేనేజింగ్ ఎడిటర్‌గా ఉన్నారు. జీఎస్టీవీ డిజిటల్ సర్వీసెస్ హెడ్‌గా తుషార్ దేవ్ ఉన్నారు. అయితే ఆ ఛానల్ శ్రేయాంశ్‌దే. శుక్రవారం తెల్లవారుజామున బాహుబలి షాను ఈడీ అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఆయన అరెస్ట్ పై ఈడీ అధికారులు ఎలాంటి కారణాలను వెల్లడించలేదు. ఆయన అరెస్ట్ పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. దేశం భయంతో కాదు, నిజంతో నడుస్తుందని, గుజరాత్ సమాచార్ సహ వ్యవస్థాపకుడు బాహుబలి షా నిర్బంధాన్ని ఆయన ఖండించారు.



# పెట్రోల్ బంకుల్లో ఈ సౌకర్యాలన్నీ ఫ్రీ

## లేదంటే ఓనర్‌కు ఫైన్ మోత మోగిపోద్ది!

- పెట్రోల్ పంపులో ఈ సౌకర్యాలన్నీ పూర్తిగా ఉచితం
- ఏర్పాటు చేయకపోతే యజమానులపై చర్యలు
- ఆ సౌకర్యాలేంటో మీకు తెలుసా?

**హైదరాబాద్ మే 16(ప్రజాక్షేత్రం):** సాధారణంగా తమ వాహనాల్లో పెట్రోల్, డిజీల్ అయిపోయినప్పుడ ప్రజలు పెట్రోల్ పంపులకు వెళతారు. అయితే పెట్రోల్ పంపుల్లో కష్టమర్లతో పాటు సామాన్యులు కూడా అనేక సౌకర్యాలు ఫ్రీగా పొందొచ్చని మీకు తెలుసా? అవును మీరు చదివింది నిజమే. పెట్రోల్ పంప్ ఆపరేటర్ సామాన్యులకు కొన్ని సౌకర్యాలు కచ్చితంగా కల్పించాలి. ఉల్లంఘిస్తే వారిపై చర్యలు కూడా తీసుకోవచ్చు. దేశవ్యాప్తంగా పెట్రోల్ పంపుల్లో ఈ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. పెట్రోల్ పంపుల్లో ఉచిత సౌర్యాల గురించి ను ఉత్తర్‌ప్రదేశ్ ఫరూఖాబాద్ జిల్లా అధికారి సురేంద్ర యాదవ్ వెల్లడించారు. అవేంటో తెలుసుకుందామా!

**సౌకర్యాలు లోపిస్తే 45రోజులు పెట్రోల్ బంక్ బంద్!**

ఫరూఖాబాద్ జిల్లాలో 85 పెట్రోల్ పంపులు ఉన్నట్లు సురేంద్ర యాదవ్ చెప్పారు. పెట్రోల్, సీఎన్‌జీ పంపుల వద్ద టాయిలెట్లు, త్రాగునీరు, టైర్లకు గాలి వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో లేవని, దానిపై పెంట్రోల్ పంపుల యజమానులకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. వినియోగదారులకు ఈ సౌకర్యాలు కల్పించకపోతే జరిమానా విధిస్తామని తెలిపారు. మూడుసార్లు అవకతవకలు లేదా లోపాలు కనిపిస్తే, పెట్రోల్ పంప్ సరఫరా, అమ్మకాలను 45 రోజుల పాటు నిలిపివేస్తామని సురేంద్ర యాదవ్ వెల్లడించారు. జిల్లా అధికారి సురేంద్ర యాదవ్ ప్రకారం పెట్రోల్ పంపుల్లో ఉచిత సేవలు ఇవే.

**పెట్రోల్ పంపుల్లో ఇవ్వన్నీ ఫ్రీ!**

దేశవ్యాప్తంగా ఇండియన్ ఆయిల్ , భారత్ పెట్రోలియం వంటి సంస్థల పెట్రోల్ పంపుల్లో ఈ సౌకర్యాలన్నీ ఉచితకంగా పొందుచ్చు.

పెట్రోల్ పంపులో మీ వాహన టైర్లలో గాలిని ఉచితంగా నింపుకోవచ్చు. దీని కోసం మీరు ఎలాంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు.

పెట్రోల్ పంపుల వద్ద మీకు ఉచితంగా తాగునీరు దొరుకుతుంది. ఇక్కడ ఆర్‌ఓ లేదా వాటర్ కూలర్ సౌకర్యాన్ని అందించడం అవసరం. దీంతో మీరు సులభంగా నీరు త్రాగవచ్చు.

పెట్రోల్ పంపుల వద్ద బాత్రూమ్ సౌకర్యాలు కూడా ఉచితం. మీరు దీన్ని ఎప్పుడైనా ఉపయోగించవచ్చు. ఎవరైనా నిరాకరిస్తే షిఫ్ట్ మేనేజర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

అత్యవసర సమయంలో మీరు పెట్రోల్ పంప్ నుంచి ఉచిత కాల్ చేయవచ్చు. దీనికి ఎటువంటి రుసుము ఉండదు. ఈ సౌకర్యాన్ని పంపు యజమాని అందిస్తాడు.


పెట్రోల్ పంపులో ప్రథమ చికిత్స పెట్టె సౌకర్యం కూడా ఉంది. ఇందులో ముఖ్యమైన మందులు, బ్యాండేజీలు ఉంటాయి, వీటిని మీరు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించవచ్చు. అయితే, మందులు ఉపయోగించే ముందు, గడువు తేదీ నిర్ధరించుకోవడం చాలా ముఖ్యం.

పెట్రోల్ పంపులో ఇంధనం నింపేటప్పుడు అగ్ని ప్రమాదం జరిగితే, అగ్ని భద్రతా పరికరాలు అక్కడ అందుబాటులో ఉంటాయి. మీరు ఉపయోగించవచ్చు. దీనికి కూడా ఎటువంటి రుసుములు ఉండవు.









పెట్రోల్ పంపులో యజమాని పేరు, కంపెనీ పేరు, కాంటాక్ట్ నంబర్ కూడా అందుబాటులో ఉంటాయి. ఏదైనా అవసరం వస్తే పంపును సంప్రదించడానికి ఈ సమాచారం మీకు సహాయపడుతుంది.

**నిబంధనలను ఉల్లంఘిస్తే- ఫైన్ మోత మోగుద్ది!**

పెట్రోల్‌డీజిల్ నింపిన తర్వాత, మీకు బిల్లు ఇస్తారు. సౌకర్యాల్లో ఏదైనా సమస్య ఉంటే బిల్లు ద్వారా దాన్ని సరిదిద్దుకోవచ్చు.

**మొదటిసారి ఉల్లంఘనకు రూ. 10,000 జరిమానా.**

**రెండోసారి అతిక్రమిస్తే రూ.25,000 జరిమానా.**

**మూడోసారి ఉల్లంఘిస్తే రూ. 10,000 జరిమానా, 45 రోజుల పాటు అమ్మకాలు నిలిపివేయడం**

**పెట్రోల్ బంకులు ఇలా మెయింటేన్ చేయాలి!**

అన్ని పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ పంపుల వద్ద పురుషులు, మహిళలు, వికలాంగులకు ప్రత్యేక శుభ్రమైన మరుగుదొడ్లు, ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలని సురేంద్ర యాదవ్ తెలిపారు. సాధారణ ప్రజలు ఈ సౌకర్యాలను ఉపయోగించడానికి టాయిలెట్లకు తాళాలు ఉండకూడదన్నారు. పెట్రోలియం కంపెనీలు సాధారణ ప్రజల నుంచి టాయిలెట్ శుభ్రతపై అభిప్రాయాన్ని తీసుకునే వ్యవస్థను అభివృద్ధి చేయాలని కూడా ఆయన కోరారు. ఈ మేరకు జిల్లాలోని పెట్రోల్ పంపులకు సమాచారం అందించామని తెలిపారు. కాగా, 1981లో అమల్లోకి వచ్చిన పెట్రోలియం చట్టంలో వివరణాత్మక మార్గదర్శకాలు ఉన్నాయి. ఈ చట్టాన్ని 2002లో సవరించారు.



## హైదరాబాద్ ఏఐజీలో రోగులను పరామర్శించిన అందాల తారలు

- హైదరాబాద్ లో మిస్ వరల్డ్-2025 పోటీలు
- ఏఐజీ ఆసుపత్రిని సందర్శించిన సుందరీమణులు
- రోగులతో మాట్లాడి సాంత్వన కలిగించిన కంటెస్టెంట్స్

**హైదరాబాద్ మే 16(ప్రజాక్షేత్రం):**

ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే మిస్ వరల్డ్ పోటీలకు సన్నాహాలు జరుగుతున్న వేళ, 2025 సంవత్సరానికి గాను పోటీ పడుతున్న పలువురు సుందరీమణులు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా వారు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తమ పర్యటనలో భాగంగా, మిస్ వరల్డ్ 2025 పోటీదారులు శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని ప్రముఖ ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏఐజీ) ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో వారు ముచ్చటించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడిన అనంతరం, వారి ఆరోగ్య పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి అక్కడి వైద్యులను అడిగి వివరాలు సేకరించారు. మిస్ వరల్డ్ పోటీదారుల సందర్శన ఆసుపత్రిలోని రోగులకు, సిబ్బందికి కొంత ఉత్సాహాన్ని, మానసిక సాంత్వనను కలిగించింది. వారి పర్యటన సామాజిక సేవా దృక్పథాన్ని ప్రతిబింబించేలా సాగింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి

- సాంస్కృతిక సారధి కళాకారుడు పిన్నింటి రత్నం

**సిద్దిపేట మే 16(ప్రజాక్షేత్రం):**

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు బడి బాట కార్యక్రమంలో భాగంగా అయినాపూర్ గ్రామంలో బడి ఈడు పిల్లలను బడికి పంపాలని ప్రభుత్వ పాఠ శాలల్లో చేర్పించాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కవి కళాకారుడు పిన్నింటి రత్నం తన పాటలతో విద్యార్థులను చైతన్యము పరుచగా పాఠశాల ఉపాధ్యాయులు మేరుగు ఎల్లయ్య,సుజాత మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా పిల్లలకు మెను ప్రకారం నాన్యమైన భోజన వసతి, ఉచితంగా దుస్తులు, పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందని పాఠశాలలు పిల్లలు



## పీ హెచ్ డి పట్టా పొందిన సూర్య ప్రకాష్ ను సన్మానించిన టీ ఎల్ ఎఫ్ ప్రతినిధులు

**సిద్దిపేట బ్యూరో మే 16(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ లెక్చరర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సూర్య ప్రకాష్ రావు శాలువతో సత్కరించారు. ఇటీవల పి హెచ్ డి పట్టా పొందిన సందర్భంగా సత్కరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో టీ ఎల్ ఎఫ్ వ్యవస్థాపకుడు డాక్టర్ పెద్దిరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదువుకుంటున్నటువంటి పేద విద్యార్థిని విద్యార్థులకు ఉచితమైనటువంటి విద్యను అందిస్తూ అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నటువంటి డి. సూర్య ప్రకాష్ కు డాక్టరేట్ రావడం చాలా సంతోషకరమని చెప్పారు ఈ కార్యక్రమంలో. సిద్దిపేట జిల్లా టీ ఎల్ ఎఫ్ అధ్యక్షులు సింగపాక కైలాష్ . ఉపాధ్యక్షులు నరసింహులు . ప్రధాన కార్యదర్శి. వెంకటేష్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు. శ్రీ చిక్కుడు మహేష్ టిపి టీ ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కాచం శ్రీనివాస్ ప్రతిభ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి వి రావు . అధ్యాపకులు విజయ్. మల్లికార్జున్. రవి. నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## రెండు కేసులు నమోదు చేసి 17 మందిని బైండోవర్ చేశారు.

**చేర్యాల మే 16(ప్రజాక్షేత్రం):** చేర్యాల చెరువు కట్టపై కొట్టుకున్న కేసులో ఇరు వర్గాలపై రెండు కేసులు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినట్లు చేర్యాల ఎస్ఐ నిరేష్ తెలిపారు. కేసు పరిశోధనలో భాగంగా కేసు నమోదైన 17 మందిని ఈరోజు పోలీస్ స్టేషన్ కు పిలిపించి పెద్దల సమక్షంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇస్తే ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఎవరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని హెచ్చరించారు. కౌన్సిలింగ్ పూర్తయిన తర్వాత 17 మందిని సత్ప్రవర్తన గురించి బైండోవర్ చేయడం జరిగిందని చేర్యాల ఎస్ఐ నిరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.







# సమష్టి కృషితో విద్యాభివృద్ధి

**సిద్దిపేట అర్బన్ మే 16(ప్రజాక్షేత్రం):**
జిల్లాలో విద్యాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సామాజిక బాధ్యతగా కృషి చేయాలని రాష్ట్ర రవాణ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన దిశా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖలలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రగతి పై సమీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధి అనేది ఒక సామాజిక బాధ్యత అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నాయని ప్రజలు ప్రజా ప్రతినిధులు అందరూ ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని జిల్లాల విద్యాభివృద్ధి కృషి చేయాలని అన్నారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో ప్రజలు అధికంగా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించినక్యాటిల్ షెడ్స్ ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ఎంపీ లాడ్స్ నుండి మంజూరు చేయించిన 44 పనులు త్వరగా పూర్తిచేసి వివరాలు అందించాలని అన్నారు. అలాగే 16, 17 వ లోక్ సభల ఎంపీ నిధుల ద్వారా మంజూరై పూర్తికాని పనులు మరియు నిధుల వివరాలను అందించాలని అన్నారు. తొగుట మండలంలో ఇరిగేషన్ కాలువల తవ్వకం వలన వచ్చిన మట్టి రాళ్ళను ప్రజల ఉపయోగం కోసం కొంత రుసుముతో ఇవ్వాలన్నారు. ఎంసాన్పల్లిలో రైతులకు వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా జాతీయ రహదారి 765 డిజి పై 5 వెంటల్స్ తో ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నామని అలాగే లైబ్రరీ నుండి రంగదాంపల్లి ఊరు చివరి వరకు పిల్లర్స్ తో కూడిన ఫ్లై ఓవర్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. అలాగే సూర్యపేట సిరిసిల్ల రహదారిని దుద్దెడ నుండి రాజీవ్ రహదారి వెంట మనం చేపట్టి సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ మీదుగా వెళ్లేలా ప్రణాళికలు వేయాలని అధికారులకు సూచించారు. మెదక్ ఎలుకతుర్తి జాతీయ రహదారికి ఇరువైపులా ఓపెన్ డ్రైన్లపై మూతలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా రెండు వరసల మొక్కలు నాటాలన్నారు. దివ్యాంగుల ఉపకరణాలను పంపిణీ చేయడానికి ప్రత్యేక క్యాంపులు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా కళాశాలల విద్యార్థులతో జూన్ రెండవ వారంలో సమావేశం నిర్వహించి కౌన్సిలింగ్ కల్పించాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే పండ్లు, పువ్వులు, నిడనిచ్చే మొక్కలను ఈజిఎస్ ద్వారా ప్రజల భాగస్వామ్యంతో పెద్ద మొత్తంలో నాటాలన్నారు. దుబ్బాకలో న్యాక్ వారి సహకారంతో ప్రజలు విదేశాలలో కూడా ఉపాధి పొందేలా ప్లంబింగ్, ఎలక్ట్రిషన్, మేషన్, ట్విట్టర్ తదితర కోర్సులలో ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలన్నారు. హర్ ఘర్ సూర్య యోజన పథకం కింద దుద్దెడ గ్రామాన్ని తీసుకొని సోలార్ విద్యుత్ అందించాలన్నారు. నిర్మాణం పూర్తయి పెండింగ్లో ఉన్న జిల్లాలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా లబ్ధిదారులకు అందించాలన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను అందించాలన్నారు. లూజ్ విద్యుత్ లైన్లను సరి చేయాలని, జిల్లా వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో కొత్త ట్రాన్స్ఫార్మర్లను బిగించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిరంతరం తనిఖీ చేస్తూ క్వాలిఫై లేని డాక్టర్లను కలిగి ఉంది పర్మిషన్ లేని ఆసుపత్రులను సీజ్ చేసి కేసులో నమోదు చేయాలని, అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లో ప్రైస్ చార్ట్ పెట్టాలన్నారు. జిల్లాలో వచ్చే సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యాశాఖ అధికారులు ప్రణాళిక బద్ధంగా విద్యాభదన చేయాలన్నారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు అందరూ పై చదువులకు వెళ్లేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓల ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలన్నారు. మల్లన్న సాగర్ ఎఫెక్టెడ్ విలేజ్ తుక్కాపూర్ లో ఓహెచ్ఎస్ఆర్ నిర్మించి త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని అన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి అందరికీ త్వరగా లోన్ సాంక్షన్ అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి. ఎంఎల్సీలు సి. అంజిరెడ్డి, మల్క కొమరయ్య, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్**

**చిన్నకోడూరు, మే 16(ప్రజాక్షేత్రం) :** బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్ కోరారు. శుక్రవారం రామంచ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈజీఎస్ పనులు నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి అక్కడ గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పిటిఎం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు జరుగుతున్న విద్యా బోధన, ఇతర కార్యక్రమాలను వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా మన గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలోనే విద్యార్థులను చదివించాలన్నారు. ప్రతి విద్యార్థి రోజు బడికి వచ్చేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పాఠశాల బోధన, మధ్యాహ్న భోజనం విషయంలో ఏమైనా లోపాలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. రామంచ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దాతల సహాయంతో ఆరేళ్లుగా నోట్ బుక్స్, స్టేషనరీ , ప్లేట్లు, గ్లాసులు, బ్యాగులు, వాటర్ బాటిల్స్ , స్పోర్ట్ డ్రెస్సులు, టై బెల్టులు, పరీక్ష ప్యాడ్స్, రిబ్బన్స్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్, యాదయ్య, లలిత, సునీత, నాగమణి, వాణి తదితరులు పాల్గొన్నారు.



## వరికి మద్దతు చెల్లిస్తాం

**మంత్రి ఉత్తం, తుమ్మల,పొన్నం**





**సిద్దిపేట అర్బన్ మే 16(ప్రజాక్షేత్రం):** రైతులు పండించిన వరిధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడంతో పాటు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో హైదరాబాద్ సెక్రటేరియట్ నుండి రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిరిసిల్ల కలెక్టరేట్ నుండి కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు . ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధరను చెల్లించడంతో పాటు అదనంగా సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా కలెక్టర్లు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని. ఇబ్బందులు తలెత్తకుండా మిల్లర్లతో చర్చించాలని, అవసరమైతే జిల్లాలో ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని సూచించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని సూచించారు. తడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కి సమీకృత కార్యాలయ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిఎంఓ నాగరాజు, డిఏఓ రాధిక, డిఎచ్ఓ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.





## దిశ కమిటీ సభ్యులుగా నత్తి శివకుమార్

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే 16(ప్రజాక్షేత్రం):** జిల్లా స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ, సమన్వయం లక్ష్యంగా రూపొందించిన దిశ కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయం మరియు పర్యవేక్షణ కమిటీ) సభ్యులుగా గజ్వేల్ మున్సిపాలిటీ ముట్రాజుపల్లికి చెందిన భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు నత్తి శివకుమార్ నియమితులైనారు. ఈ కమిటీలో సభ్యులుగా నియామకం, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగస్వామిగా అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది అని తెలిపారు. సామాజిక సేవ భావనతో నా ప్రయాణం ప్రారంభమై, రాజకీయ కార్యకర్తగా గ్రామీణ ప్రజల గొంతుకను అధికార యంత్రాంగానికి వినిపించే పర్యవేక్షణలో భాగమైన ఈ కమిటీకి ఎంపిక కావడం గర్వంగా ఉంది అని తెలిపారు. ఎంపీ రఘునందన్ రావు నేతృత్వంలోని బృందంలో పనిచేయడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. నన్ను ఈ స్థానానికి ఎంపిక చేసి నన్ను విశ్వసించిన పెద్దలు గౌరవ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావ్ కి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను అని చెప్పారు. ప్రజల సమస్యలపై స్పందించి, అధికారులతో సమన్వయం చేసి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను తీసుకుంటానని అన్నారు.



## ప్రతి ఒక్క నిరుద్యోగి బిసి లోన్లు అందేలా చూస్తాం

**గజ్వేల్ నియోజకవర్గం మే 16(ప్రజాక్షేత్రం):** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త చెప్పినందుకు వర్షం వ్యక్తం చేసిన సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోకపోవడం మాని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల మీద విమర్శలు ఎందుకు అని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు అన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగి బిసి లోన్లు అందరికీ అందేలాగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనమైన కన్న యాదవ్, గజ్వేల్ మండల్ యాదవ సంఘం అధ్యక్షుడు రఘుపతి, రజక మార్కుకు మండల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నార్కోటిక్ డాగ్స్ తో విస్తృతంగా తనిఖీలు

- గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు
- గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే 16(ప్రజాక్షేత్రం):** గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ ఆవరణ, సంగాపూర్ రోడ్డు, ఇందిరాపార్క్ చౌరస్తా, తూప్రాన్ రోడ్, హోటల్స్ పాన్ షాప్స్ మరియు శివారు ప్రాంతంలో నార్కోటిక్ డాగ్స్ తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు మాట్లాడుతూ.. పోలీస్ కమిషనర్ మేడమ్ గ ఆదేశానుసారం పట్టణ శివారు ప్రాంతంలో మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం దోమలను నివారిద్దాం

- శ్రీగిరి పల్లి వైద్యాధికారి డాక్టర్ బల్బీర్ సింగ్
- జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ
- దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే 16(ప్రజాక్షేత్రం):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీరిగిరిపల్లి పరిధిలోని బస్తీ దావఖాన కోటమైసమ్మ బస్తీ దవఖాన వద్ద జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీరిగిరిపల్లి వైద్యాధికారి డాక్టర్ బల్బీర్ సింగ్ మాట్లాడుతూ.. మన ఇంటి పరిసరాలను, మురికి నీరు గుంటలు లేకుండా, పరిశుభ్రత ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇంటిలోకి దోమలు రాకుండా దోమ తెరలు వాడాలని ఇంట్లో దర్వాజాలకు కిటికీలకు, జాలీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దోమల నివారణపై ప్రజలకు సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది. దోమలు పుట్టకుండా, కుట్టకుండా, ఇంటి పరిసరాలలో మురుగునీటి నిల్వలను లేకుండా చూసుకోవాలన్నారు. ఇంట్లో ఉన్న కూలర్లు నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. కొబ్బరి బోండాలు, వాడి పాడేసిన పాత టైర్లు, పూల కుండీలు, డ్రమ్ములు, కుండలు హౌసులను ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ గౌతమి, గజ్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బి. శ్రీనివాస్, ఎం పి హెచ్ ఈ ఓ సురేందర్, అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, నిలయ్ శర్మ, ఏఎన్ఎంఎస్ అరుణ, సరస్వతి, దీవెనమ్మ, ఎంఎల్ హెచ్ పి రేవతి, నర్సింగ్ ఆఫీసర్ యశోద, ఆశ కార్యకర్తలు మంజుల, స్వప్న, పద్మ, రాణి, వినోద, సుజాత, స్వప్న, సంతోష, భావన, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## లైఫ్ క్యూర్ హాస్పిటల్ ప్రారంభం



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే 16(ప్రజాక్షేత్రం):** గజ్వేల్ లోని పంజాబ్ నేషనల్ బ్యాంకు ఎదురుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ క్యూర్ హాస్పిటల్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైఫ్ క్యూర్ హాస్పిటల్ శివకుమార్, హాస్పిటల్ డాక్టర్స్ కు అభినందనలు తెలిపారు. లైఫ్ క్యూర్ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఉప్పాల మెట్టయ్య తదితరులు పాల్గొన్నారు.




# సుమంత్ ఎమోషనల్ మెప్పించిందా?

ప్రస్తుతం చదువులు అంటే ర్యాంకులే గుర్తుకు వస్తాయి. పేరెంట్స్, పిల్లలు, స్కూల్స్ అంతా ర్యాంకుల వెంట పరిగెడుతున్నారు. బట్టీ చదువులో తీవ్ర ఒత్తిడికి గురవుతూ చాలా మంది పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. స్టడీస్‌లో బాగా ఉన్నా రియల్ లైఫ్‌లో అంత తెలివిగా ఉండటం లేదు. కనీస విషయాలు కూడా తెలియడం లేదు. స్టడీస్‌లో ఫస్ట్ అయితే, లైఫ్‌లో లాస్ట్ అవుతున్నారు. ఈ క్రమంలో చదువులపై రూపొందిన చిత్రమే 'అనగనగా'. ఈ సినిమాలో హీరోగా అక్కినేని సుమంత్ నటించారు. ఒకప్పుడు ఈ హీరో వరుస విజయాలతో స్టార్ ఇమేజ్‌ని సొంతం చేసుకున్నారు. కానీ ఆ తర్వాత ఆ స్థాయి విజయాలు దక్కలేదు. ఇక ఇప్పుడు తాజాగా ఓటీటీ అనగనగా అనే చిత్రంలో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. కాజల్ చౌదరి, మాస్టర్ విహర్ష్, అవసరాల శ్రీనివాస్ వంటి వారు ఇందులో నటించారు. సన్నీ సంజయ్ దర్శకత్వం వహించిన ఈ మూవీకి రాకేష్ రెడ్డి గడ్డం, రుద్ర మదిరెడ్డి నిర్మాతలు. ఈ సినిమాలో వ్యాస్( సుమంత్) ఒక కార్పొరేట్ స్కూల్‌లో పర్సనాలిటీ డెవలప్‌మెంట్ టీచర్‌గా పని చేస్తుంటాడు. బట్టీ చదువులు కాదు, ప్రాక్టికల్‌గా చదువులు ఉండాలని, కథల రూపంలో పాఠ్యాంశాలు చెబితే విద్యార్థులకు బాగా గుర్తుంటుందని, రియల్ లైఫ్‌కి వాటిని అన్వయించుకుంటారని ఈ సినిమా ద్వారా, వ్యాస్ పాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేశారు. విద్యార్థులు ప్రెజర్ ఫీల్ కావడం, అటు టీచర్స్ పెట్టే ప్రెజర్, ఇటు పేరెంట్స్ ప్రెజర్‌కి వాళ్లు ఎలా స్ట్రగుల్ అవుతున్నారనేది కళ్లకి కట్టినట్టు చూపించారు. ఆయా సన్నివేశాలు రియల్ లైఫ్‌కి దగ్గరగా ఉండటంతో ఆకట్టుకుంటాయి. ఇందులో చాలా వరకు సక్సెస్ అయ్యారనే చెప్పాలి.

# గాసిప్స్..అంత మాట అనేసింది

తాప్సీ.. తెలుగు సినిమాలో ఇండస్ట్రీకి పరిచయమైంది. ఇప్పుడు బాలీవుడ్‌లో వరుస సినిమాలతో దూసుకుపోతోంది. హీరోయిన్ తాప్సీ టాలీవుడ్‌లో గ్లామరస్ రోల్స్ చేసిన బ్యూటీ, బాలీవుడ్‌లో మాత్రం కంటెంట్ ఉన్న సినిమాలు చేసి సక్సెస్ సొంతం చేసుకుంది. షారుఖ్ ఖాన్‌తో నటించాలనుకున్న కలను నెరవేర్చుకుంది. అయితే ఓ సారి 'కాఫీ విత్ కరణ్' షోలో ఎందుకు పాల్గొనలేదు అనే ఓ యాంకర్ ప్రశ్నకు కరణ్‌ను రోస్ట్ చేసే ఆన్సర్ ఇచ్చింది. 'నా సెక్స్ లైఫ్ అంత ఇంట్రెస్టింగ్‌గా ఉండదు' అని సమాధానమిచ్చి.. ఆ షో కేవలం ఆ విషయం గురించి మాట్లాడేందుకేనని ఇండైరెక్ట్‌గా చెప్పేసింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ మరోసారి ట్రెండింగ్‌లోకి రాగా ఈ హీరోయిన్ కామెంట్స్‌కు ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. పెళ్లి జరిగి రెండేళ్లు కూడా కాలేదు అప్పుడే అంత మాట అనేసింది ఏంటబ్బా అని ఆశ్చర్యానికి గురవుతున్నారు. కానీ అసలు విషయం తెలిసి నవ్వుకుంటున్నారు. కాఫీ విత్ కరణ్ షో కార్యక్రమంపై సెటైర్ అని ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు.




# చిక్కుల్లో హీరో బెల్లంకొండ శ్రీనివాస్



టాలీవుడ్ హీరో బెల్లంకొండ తెలుగు సినిమాల్లో కనిపించక సుమారు నాలుగేళ్లవుతోంది. ఈ గ్యాప్ ను పూరించేలా అతను భారీ మల్టీ స్టారర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. బెల్లంకొండ శ్రీనివాస్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం భైరవం. ఇందులో మంచు మనోజ్, నారా రోహిత్ కూడా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్నీ భైరవం సినిమా మే 30న థియేటర్లలో రిలీజ్ కానుంది. దీంతో చిత్ర బృందం సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంటోంది. అయితే ఇంతలోనే హీరో బెల్లంకొండ శ్రీనివాస్ అనవసరంగా ఓ వివాదంలో ఇరుకున్నాడు. ఇప్పుడు అతనిపై పోలీస్ కేసు నమోదైంది. బెల్లంకొండ శ్రీనివాస్ మంగళవారం (మే 13) మధ్యాహ్నం కారులో జూబ్లీహిల్స్ రోడ్డునెంబర్-45 వైపు నుంచి జర్నలిస్ట్‌కాలనీ వరకు వచ్చి చౌరస్తాలో రాంగ్‌రూట్‌లో తన ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నించాడు. అయితే అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్ హీరో కారును గమనించి అడ్డుకున్నాడు. అయితే బెల్లంకొండ శ్రీనివాస్ సదరు ట్రాఫిక్ కానిస్టేబుల్‌తో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా అతడి పైకి కారుతో దూసుకెళ్లేందుకు ప్రయత్నించాడు. ఈ తతంగాన్నంతా ఒక వాహన దారుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో అది కాస్తా వైరల్ గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు బెల్లంకొండ శ్రీనివాస్ దురుసు ప్రవర్తనను తప్పుపడుతున్నారు. సెలబ్రిటీలై ఉండి ఇలా ప్రవర్తిస్తారా? అంటూ ప్రశ్నిస్తున్నారు. కాగా ఇప్పుడిదే ఘటన పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# నాకు పెళ్లి కాకుండా ఉంటే అతనితోనే డేటింగ్



యాంకర్ అనసూయ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. జబర్దస్త్ షో ద్వారా మంచి పాపులారిటీని సంపాదించుకుంది. తర్వాత పలు సినిమాల్లో కూడా ఛాన్స్‌లు కొట్టేసింది. క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. ముఖ్యంగా రంగస్థలం సినిమాలో రంగమ్మత్తగా అనసూయ నటనకు మంచి గుర్తింపు దక్కింది. వరుస సినిమాల్లో నటిస్తూ బిజీ ఆర్టిస్ట్‌గా మారిపోయింది. హీరోయిన్లతో సమానంగా అనసూయ క్రేజ్ ఉందంటే.. ఆమె ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సోషల్ మీడియాలో చెక్కుచెదరని అభిమానగణం ఆమె సొంతం. అనసూయకు సోషల్ మీడియాలో మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్నారు. ఈ హాట్ బ్యూటీ 39 ఏళ్ల వయస్సులో కూడా యంగ్ స్టార్స్‌కు గట్టి పోటినిస్తోంది. చీర కట్టినా, స్కర్ట్ వేసినా, బికినితో దర్శనం ఇచ్చినా అది అనసూయకే చెల్లింది. తాజాగా ఈ హాట్ బ్యూటీ బోల్డ్ కామెంట్స్ చేసింది. ఒకవేళ పెళ్లి కాకపోయి ఉంటే ఏ హీరోతో డేటింగ్ చేస్తావు అని అడిగిన ప్రశ్నకు ధైర్యంగా సమాధానం చెప్పింది అనసూయ. "నాకు పెళ్లి కాకపోయి ఉంటే మెగా హీరో రామ్ చరణ్‌తో డేటింగ్ చేసేదాన్ని" అని సమాధానంగా ఇచ్చింది. ప్రస్తుతం అనసూయ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.



# సామ్ రిలేషన్‌ని కన్ఫర్మ్ చేసిందా?

ది ఫ్యామిలీ మ్యాన్` వెబ్ సిరీస్‌ల దర్శకుడు రాజ్ నిడిమోరు, క్రేజీ హీరోయిన్ సమంత గురించి గత కొంత కాలంగా వరుస కథనాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. నెట్టింట ఈ జోడీ వైరల్ అవుతున్న నేపథ్యంలో సమంత గెస్ట్ రోల్‌లో నటించి నిర్మించిన శుభం మూవీ సక్సెస్ సందర్భంగా చిత్ర బృందం, రాజ్‌నిడిమోర్‌తో కలిసి ఉన్న ఫొటోలని సమంత నెట్టింట షేర్ చేసింది. రాజ్ నిడిమోర్ భుజంపై సామ్ తలని వాల్చి `శుభం`తో అద్భుతమైన ప్రయాణం మదలైంది అంటూ ఇన్ స్టాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ సమయంలోనే దర్శకుడు రాజ్ నిడిమోరు సతీమణి శ్యామాలి స్పందించారు. ఇన్‌స్టా వేదికగా ఓ ఆసక్తికరమైన పోస్ట్‌ని షేర్ చేయడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. నా గురించి ఆలోచించి, విని మాట్లాడే వారితో పాటు నన్ను కలిసి, నాతో మాట్లాడి, నా గురించి రాసేవారందరికీ ప్రేమ, ఆశీస్సులు పంపుతున్నా అంటూ ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. దీంతో ఈ పోస్ట్ చూసిన వారంతా షాక్‌కు గురవుతున్నారు. గత కొంత కాలంగా ఇన్‌స్టాలో ఎలాంటి పోస్ట్‌లు షేర్ చేయని శ్యామాలి ఉన్నట్టుండి ఇలా పోస్ట్‌ని షేర్ చేయడం ఏంటని అంతా అవాక్కవుతున్నారు. అయితే గత కొంత కాలంగా శ్యామాలి,దర్శకుడు రాజ్ నిడిమోరు విడిపోతున్నారంటూ వార్తలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఆమె షేర్ చేసిన ఇన్ స్టా పోస్ట్‌తో సామ్, రాజ్‌నిడిమోరుల బంధాన్ని కన్ఫర్మ్‌చేసిందని అంతా అవాక్కవుతున్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330